## హరితవనంలో ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

**కీసర, జూలై 22, ప్రభాతవార్త :** హరితవనంలో ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని దమ్మాయిగూడ మున్సిపల్ కమీషనర్ వెంకట్‌రెడ్డి అన్నారు. మంగళవారం వంద రోజుల కార్యచరణ ప్రణాళికలో బాగంగా చీర్యాల గ్రామ ప్రజలకు డెంగ్యూ, మలేరియా, సీజనల్ వ్యాధు లపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ వనమహోత్సవంలో బాగంగా ప్రజలకు మున్సిపల్ సిబ్బంది 1250 పూల, పండ్ల మొక్కలు పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఇంటింటికి పొడి, తడి వ్యర్థాలను వేరు చేయడంపై అవగాహన కల్పించారు.

ప్రతి రోజు వీధి, పెంపుడు కుక్కలపై ఏబిసి ప్రచారం జరుగుతుందన్నారు. భూగర్భ మురికి కాలులో మున్సిపల్ సిబ్బందితో చెత్తను తొలగించడం జరిగిందన్నారు. చెత్త ఆటోలు వచ్చినప్పుడు చెత్తను అందులో వేయాలని రోడ్డకు ఇరువైపులా ఏవరైనా చెత్తను వేస్తే జరిమానా విధించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డిఈఈ బాలమురళి, మున్సిపల్ మేనేజర్ వెంకటేశం, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్

# వార్త

## మేడ్చల్ ఐటీఐలో అడ్వాన్స్‌డ్ ట్రైనింగ్ కోర్సులు

**మేడ్చల్, జూలై 22. ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, టాటా సౌజన్యంతో మేడ్చల్ ఐటీఐలో నెలకొల్పిన అడ్వాన్స్‌డ్ ట్రైనింగ్ సెంటర్ అందుబాటులోకి వచ్చిందని, ఈ సెంటర్‌లో ఏర్పాటు చేసిన ఆరు ఆధునిక కోర్సులను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఐటీఐ ప్రిన్సిపల్ హనుమా నాయక్ కోరారు. యువతకు నైపుణ్యత అవకాశాలు మెరుగు పర్చేందుకు ఈ కోర్సులు ఎంతగానో ఉపయోగపడుతాయని, వివిధ పరిశ్రమలలో తెలంగాణ విద్యార్థులకు నైపుణ్యాలను పెంపొందించడంతో పాటు ఉపాధి అవకాశాలను మెరుగు పర్చేందుకుగాను ఇప్పటికే ఉన్న ట్రేడ్‌లకు అదనంగా 6 కొత్త కోర్సులను అందిస్తున్నామని పేర్కొన్నారు. ఈ 6 ట్రేడ్‌లలో 172 సీట్లు అందుబాటులోకి వచ్చాయని, ప్రారంభంలో 36 మంది విద్యార్థులు చేరారని తెలిపారు. వివిధ కంపెనీలతో ఆన్ జాబ్ శిక్షణ అవకాశాలను అందిస్తున్నామని, ప్రభుత్వ, ప్రైవేట్ రంగాలలో ఉపాధిని పొందడంతో పాటు స్వయం ఉపాధిని పొందేందుకు అవకాశాలున్నాయన్నారు. అడ్మిషన్ల కోసం ఆసక్తి గల అభ్యర్థులుత మేడ్చల్ ఐటీఐలో సంప్రదించాలని కోరారు.



మహిళలకు చెక్కును అందిస్తున్న మంత్రి శ్రీధర్ బాబు, ఎమ్మెల్యే శంకర్

# అప్పులు రుద్దినా అందరినీ ఆదుకుంటున్నాం

**గత పాలకులు దోచేయటం మినహా చేసింది ఏమీ లేదు**

**మహిళలను కోటీశ్వరుల్ని చేయడమే క్రాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం**

**మీ కోసం సీఎంతో కొట్లాడి ఎమ్మెల్యే నిధులు తెస్తున్నారు**

**నియోజకవర్గానికి ఆయనే భరోసా**

**చెక్కుల పంపిణీ కార్యక్రమంలో మంత్రి శ్రీధర్‌బాబు**

**షాద్‌నగర్, ప్రభాతవార్త, జులై22 :** ప్రభుత్వం అన్ని రంగాలలో మహిళలకే పెద్దపీట వేసింది.. ఉపాధి దిశగా వారిని ఉన్నతికి చేర్చేందుకు రంగం సిద్ధం చేసింది.. మహిళలు మీ శక్తిని చాటండి.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్దేశించినట్లుగా కోటిని దాటి కోటీశ్వరులుగా వెలుగొందండి.. అంటూ మంత్రి శ్రీధర్ బాబు పిలుపునిచ్చారు. షాద్‌నగర్ పట్టణంలోని రెడ్ రోజ్ గార్డెన్‌లో మంగళవారం ఇందిరా మహిళా శక్తి కింద 3418 మహిళా సంఘాలకు రూ.3.29 కోట్లను చెక్కుల రూపంలో అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో వైఎస్ఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు వడ్డీలేని రుణాలు మహిళలకు ఇచ్చి వ్యాపార, కుటీర పరిశ్రమల దిశగా ప్రోత్సహించడం జరిగిందని, ఇప్పుడు మళ్లీ అలాంటి ప్రయోజనకరమైన పథకాన్ని ఇందిరా శక్తి రూపంలో ప్రభుత్వం ముందుకు తెచ్చిందని గుర్తు చేశారు.

మహిళలు విడివిడిగా వ్యాపారాలు చేసి గడ్డి పోచల్లా మిలిగిపోకుండా, కలిసికట్టుగా వ్యాపార రంగంలోకి వెళ్లి గడ్డిమోపులా మారాలని, అప్పుడే వారి ఆర్థిక శక్తి బలంగా ఉంటుందని స్పష్టం చేశారు. ఆర్థిక పరిస్థితి అనుకూలంగా లేకపోయినా తమ ప్రభుత్వం ప్రజల కోసం, ముఖ్యంగా మహిళల కోసం ఎంతో శ్రమిస్తుందని, దీనిని అర్థం చేసుకొని మహిళలు తమకు ఆశీస్సులు అందించాలని కోరారు. గత పాలకులు పదేళ్ల పాలనలో విద్యను పట్టించుకోలేదు, వైద్య రంగాన్ని నిర్లక్ష్యం చేశారు.. మహిళల కోసం ఒక్క పథకం కూడా తీసుకురాలేదు.. కానీ కోట్లాది రూపాయలు అప్పులు మాత్రం చేశారని మంత్రి శ్రీధర్ బాబు ధ్వజమెత్తారు. గత ప్రభుత్వం తీసుకున్న అప్పులకు నెలకు ఏడు కోట్ల రూపాయల చొప్పున మిత్తీలిస్తున్నామని, ఇంత చేసిన మిగతా 2లో

# బోరుమంటున్న తాండూరు





ముంపునకు గురైన కాలనీలు, నీటిలో చిక్కుకున్న వాహనాలు, ఇండ్ల చుట్టూ చేరిన వరద నీరు

**రియల్ వ్యాపారుల అక్రమాలతో నిండా మునిగిన చిలుకవాగు పరిసరాలు**

**పంట కాల్వలపై నిబంధనలకు విరుద్ధంగా ప్లాట్లు**

**ఎదురుతన్నిన వరదనీటితో కాలనీలు జలదిగ్బంధం**

**అష్టకష్టాలు పడుతున్న స్థానికులు- పదేళ్లుగా సాగుతున్న ముంపు తిప్పలు**

**హైడ్రా పూనుకోవాలని బాధితుల వేడుకోలు**

**ప్రభాతవార్త, వికారాబాద్ జిల్లా ప్రతినిధి :** డజన్ అరటి పండ్లు కొనాలంటే ధర, నాణ్యత పరిశీలించే వినియోగదారులు ప్లాట్ల కొనుగోలు విషయంలో మాత్రం నిబంధనల గురించి పెద్దగా పట్టించుకోవడం లేదు. నిబంధనలు పాటించకుండా వెలసిన రియల్ ఎస్టేట్ వెంచర్ల కారణంగా తాండూరు పట్టణం నిండా మునిగిపోయింది. మంగళవారం రాత్రి కురిసిన భారీ వర్షానికి అనేక కాలనీలు జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి. గంటల తరబడి జన జీవనం స్తంభించిపోయింది. సహాయం కోసం చేతులు చాచినా ఎవరూ వెళ్లలేని పరిస్థితి. గడచిన పదేండ్లుగా ప్రతియేటా వానాకాలంలో పరిస్థితి పునరావృతం అవుతోంది. మంగళవారం రాత్రి రెండు గంటల పాటు కురిసిన భారీ వర్షానికి చిలుకవాగు పరిసర ప్రాంతాలైన సాయిపూర్, ఆదర్శనగర్, మార్కాండేయ కాలనీ, గ్రీన్‌సిటీ కాలనీలు నీట మునిగాయి. సహజంగా వెలసిన నీటి కాల్వలు కబ్జాలకు గురి కావడంతో వర్షపు నీరు ఇళ్లలోకి చేరింది. జనజీవనం అతలాకుతం అయింది. హైదరాబాద్ మార్గంలో ఉన్న చిలుకవాగు సాయిపూర్, పాత తాండూరు మీదుగా కాగ్నా నదిలో కలిసిపోతుంది. సుమారు ఏడు కిలోమీటర్ల పొడవున్న చిలుకవాగు పరిసరాలలో రియల్ ఎస్టేట్ వ్యాపారులు నిబంధనలు విరుద్ధంగా ప్లాట్లు ఏర్పాటు చేసి విక్రయించారు. చిలుకవాగు వెళ్లే కాల్వపై అనేక నిర్మాణాలు వెలిశాయి. ఫలితంగా వర్షపునీరు కాల్వ గుండా కాకుండా దారి మళ్లి కాలనీల్లోకి చేరుతున్నాయి. అనేక ఇండ్లలోకి నీరు చేరింది. ఉదయం ఇళ్లలోంచి ఎవరూ బయటకురాని పరిస్థితి నెలకొంది. స్కూలుకు వెళ్లే విద్యార్థులకు మిగతా 2లో

## అక్షర కాంతులకే మా తొలి ప్రాధాన్యత

**జానంపేట బడికి వెలుగులు తెస్తా**

**షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

**రూ.65 లక్షలతో అదనపు గదులకు శంకుస్థాపన**

**షాద్‌నగర్, ప్రభాతవార్త, జూలై 22 :** విద్యా వ్యవస్థను గత ప్రభుత్వం విధ్వంసం చేసిందని.. భవనాలను శిథిలాలుగా మార్చింది.. విద్యార్థుల మేధస్సును నిర్వీర్యం చేసిందని, ఆంబోతుల్లా అరవడం తప్ప గత ప్రభుత్వ పాలకులు చేసిందేమీ లేదని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అక్షర కాంతులకే తొలి ప్రాధన్యత ఇస్తుందని.. అదే మార్గంలో జానంపేట జడ్పీహెచ్ఎస్ (ఫరూఖ్‌నగర్ హైస్కూల్) ఉన్నత పాఠశాలను కూడా తీర్చిదిద్దుతా అని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలను మంగళవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల అధ్యాపక బృందం స్థానిక ఎంఈవో మనోహర్ ఆధ్వర్యంలో ఎన్‌సీసీ విద్యార్థులు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. పాఠశాలలో ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ పాఠశాలల్లో మౌళిక వసతులను కల్పించి నాణ్యతా ప్రమాణాలను పెంచాలన్నది ప్రభుత్వం ముందున్న లక్ష్యమని, అందుకే పాఠశాల భవన నిర్మాణాలు, ఏకీకృత పాఠశాలల అభివృద్ధి చేపట్టారని అన్నారు. ఉపాధ్యాయుల పదోన్నతుల ద్వారా వారిని మరో అడుగు ముందుకు వేయించి చక్కని బోధన చేసేలా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. గత పాలకుల పదేళ్ల వైఫల్యం వల్ల నియోజకవర్గంలో బడులన్నీ పాతబడిపోయి, కనీసం ప్రహరీలు కూడా లేని స్థితిలో ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అందులో భాగంగానే





మాట్లాడుతున్న ఎమ్మెల్యే శంకర్

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని తీసుకువచ్చి కొందుర్గులో ఏకీకృత పాఠశాల, మొగిలిగిద్ద పాఠశాల అభివృద్ధి వంటి కార్యక్రమాలు చేయించినట్లు వివరించారు. ప్రస్తుతం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రారంభోత్సవాన్ని కూడా స్వయంగా సీఎం ద్వారా నిర్వహించనున్నట్లు తెలిపారు. గత పాలకులు మన ప్రాంత చరిత్రాత్మక పాఠశాలలపై వివక్ష ప్రదర్శించారని, మిగతా 2లో

## పథకాల అమలులో మీదే ముఖ్య పాత్ర

**జిల్లా అధికారులకు మంత్రుల ఆదేశం**

**రంగారెడ్డి అర్బన్, జూలై 22, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పలు అభివృద్ధి సంక్షేమ పథకాల అమలులో జిల్లా కలెక్టర్లు కీలకంగా వ్యవహరించాలని, ఆయా సంక్షేమ ఫలాలు పేద ప్రజలకు చేరే విధంగా తగు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్, శ్రీమతి కొండా సురేఖ, అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌లు జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. మంగళవారం ఉదయం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రాష్ట్ర సచివాలయం నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ రామకృష్ణారావు, వివిధ శాఖల ముఖ్య కార్యదర్శులు, కార్యదర్శులు, విభాగాధిపతులతో అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. రాష్ట్రంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, భూభారతి, వివిధ రెసిడెన్షియల్ స్కూళ్లలో భోజన, మౌలిక వసతుల ఏర్పాటు, వనమహోత్సవంలో మొక్కలు నాటడడం, మహాలక్ష్మి పథకం తదితర అంశాలపై సమీక్ష చేశారు. రాష్ట్ర మంత్రులు వివిధ అంశాల వారీగా జిల్లా కలెక్టర్లకు పలు సూచనలు చేశారు. ప్రభుత్వ లక్ష్యాల మేరకు కలెక్టర్లు, అధికారులు నిర్విరామంగా కృషి చేయాలని తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా పాలనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో ఈ ప్రభుత్వం ఎన్నో అభివృద్ధి, సంక్షేమ పథకాలకు శ్రీకారం చుట్టిందని, క్షేత్రస్థాయిలో జిల్లా కలెక్టర్లు, అధికారులు ముఖ్య పాత్ర పోషించాలని, పేద ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం తీసుకుంటున్న ఎన్నో పథకాల ఫలితాలను వారికి అందే విధంగా తగు చర్యలు తీసుకోవాలని, దానికగుణంగా కార్యాచరణ ప్రణాళికను రూపొందించుకోవాలని మంత్రులు స్పష్టం చేశారు.

# ఆకస్మికంగా వచ్చి..అన్నీ చూసి

**రెసిడెన్షియల్ కళాశాలలో కలెక్టర్ తనిఖీలు**

**విద్యార్థుల బాబోగులపై ఆరా**

**ఎక్కడా లోపం జరగవద్దని సిబ్బందికి ఆదేశం**

**కొడంగల్, జూలై 22 ప్రభాతవార్త :** సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ కళాశాల, స్కూల్, ప్రభుత్వ సాంఘీక సంక్షేమ బాలుర రెసిడెన్షియల్ పాఠశాల, కళాశాలను కలెక్టర్ ప్రతీక్ జైన్ మంగళవారం ఆకస్మిక తనిఖీ చేశారు. అన్ని విభాగాలకూ వెళ్లి నిశితంగా పరిశీలించారు. కిచెన్, డార్మిటరీ, స్టోర్ రూమ్, డెనింగ్ హాల్‌లలో వసతులను పరిశీలించారు. విద్యార్థుల కోసం సిద్ధంచేస్తున్న భోజనాన్ని తనిఖీ చేశారు. స్టోర్ రూంలో నిల్వ ఉన్న బియ్యం, పప్పు దినుసులు, వంటనూనె సరుకుల నాణ్యతను పరిశీలించారు. విద్యార్థుల ఆరోగ్య స్థితిగతులు, వారికి అందిస్తున్న వైద్య సేవల గురించి ఆరా తీశారు. క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని నిర్వాహకులను ఆదేశించారు. అల్పాహారం, భోజనం రుచికరంగా ఉంటోందా..అన్ని వసతులు అందుబాటులో ఉన్నాయా..మెనూ ప్రకారం ఆహారం అందిస్తున్నారా అని వివరాలు అడిగి తెలుసుకున్నారు. రెసిడెన్షియల్ పాఠశాల, కళాశాల తరగతి గదులు, పరిసరాలన్నీ పరిశుభ్రంగా ఉంచుకోవాలని, నిర్వహణ సక్రమంగా జరిగేలా పర్యవేక్షణ చేయాలని



రెసిడెన్షియల్ కళాశాలలో వసతులపై ఆరా తీస్తున్న కలెక్టర్

సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, కడా ప్రత్యేక అధికారి వెంకట్‌రెడ్డి. ఎంపీడీఓ ఉశశ్రీ, మున్సిపల్ కమీషనర్ బలరాంనాయక్, వార్డన్‌లు తదితరులు ఉన్నారు.

**పవిత్రోత్సవాల్లో పాల్గొన్న కలెక్టర్**

కొడంగల్ శ్రీమహాలక్ష్మి వేంకటేశ్వర స్వామి పవిత్రోత్సవాల్లో భాగంగా మంగళవారం జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్, అదనపు కలెక్టర్ లింగ్యానాయక్‌లు శ్రీవారిని దర్శించుకున్నారు. కలెక్టర్‌కు టీటీడీ ఆలయ అర్చకులు, ఆలయ ధర్మకర్తలు శ్రీబాలాజీ, నందారం మిగతా 2లో



గున్‌గల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్న దృశ్యం

**యాచారం జులై22, ప్రభాతవార్త :** నిరు పేద ప్రజల సంక్షేమం కోసమే తెలంగాణ రాష్ట్రలో కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు. యాచారం మండలం పరిధిలో ని గున్ గల్, చింతుల్ల, చౌదరపల్లి, మొండిగౌరెల్లి గ్రామాల్లో 94 లక్షల రూపాయలతో ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి శంకుస్థాపనలతో పాటు ప్రారంభోత్సవ కార్యక్రమాలు చేపట్టారు. గున్ గల్ రిజర్వ్ ఫారెస్ట్ అధికారులతో కలసి వన మహోత్సవంలో భాగంగా ఎమ్మెల్యే మొక్కలు నాటారు. అనంతరం మండల కార్యాలయ కేంద్రంలో 49 మంది లబ్ధిదారులకు 49,05684 రూపాయలతో కళ్యాణి లక్ష్మి, షాది ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ఇంటింటికి తీసుకెళ్లాల్సిన బాధ్యత కార్యకర్తలపై ఉందని

# మీకు మేమున్నాం

**ఏ సమస్య ఉన్నా అధికారులకు చెప్పండి**

**తక్షణం పరిష్కరించేలా చర్యలు తీసుకుంటాం**

**ఎమ్మెల్యే గంగిరెడ్డి భరోసా**

సూచించారు. ప్రజా ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇల్లు, గృహలక్ష్మి, గృహజ్యోతి, రైతు భరోసా పథకాలు కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. పేద ప్రజల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని సూచించారు. అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, అందజేయనున్నట్లు తెలిపారు. గ్రామాల్లో ఎలాంటి సమస్యలున్న అధికారులు అందుబాటులో ఉండి ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించాలని సూచించారు. భవిష్యత్తు తరాలకు మొక్కలు ఉపయోగంగా ఉండేలా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు, డైరెక్టర్, మస్కు నరసింహ, గులాం అక్బర్, ఎంపీడీవో రాధా రాణి ఎమ్మార్వో అయ్యప్ప, డి ఈ వేణుమాధవ్ రావు, మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు, మాజీ వైస్ ఎంపీపీ గజ్జి రామకృష్ణ యాదవ్, మాజీ వైస్ ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు బిలకంటి శేఖర్ రెడ్డి, మూడేడ్ల వెంకటరెడ్డి, మాజీ సర్పంచ్ సురేందర్ రెడ్డి, గిరమోని రవీందర్, అరవింద్ నాయక్, కొనింటి ఈశ్వర్, గౌర శ్రీశైలం, బుగ్గరాములు, కొమ్ము సురేష్, నాయిని నర్సి రెడ్డి, ఎట్టి లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## వసతి గృహాలపై ప్రత్యేక చొరవ చూపండి

**కలెక్టర్ సి.నారాయణ రెడ్డి ఆదేశం**

**రంగారెడ్డి అర్బన్, జులై 22, ప్రభాత వార్త:** వసతి గృహాలలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా త్రాగునీటి వసతి. నాణ్యమైన సరుకులను ఉండే విధంగా చూడడంతో పాటు పాఠశాలలు, కళాశాలల్లో విరివిగా మొక్కలు నాటాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో వసతి గృహాలలో మౌలిక సదుపాయాలు, గురుకుల పాఠశాలల సమస్యలు, ఇందిరమ్మ ఇండ్ల పురోగతి, వన మహోత్సవంపై జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మండల స్థాయిలో ప్రత్యేక అధికారులు తప్పనిసరిగా క్షేత్ర స్థాయిలో పర్యటించి వసతి మిగతా 2లో



సమీక్షసమావేశంలో మాట్లాడుతన్న కలెక్టర్ నారాయణ రెడ్డి



హోమం నిర్వహిస్తున్న టీటీడీ అర్చకులు

## వైభవంగా ముగిసిన పవిత్రోత్సవాలు

**కొడంగల్, జూలై 22 ప్రభాతవార్త :** పేదల పెన్నిదిగా పేరుగాంచి రెండవ తిరుపతిగా వెలుగొందుతున్న కొడంగల్ శ్రీమహాలక్ష్మి వేంకటేశ్వర స్వామి పవిత్రోత్సవాలు మంగళవారంతో ముగిశాయి. తిరుమల తిరుపతి దేవస్థానానికి అనుసంధానంగా కొనసాగుతున్న ఈ ఆలయంలో తిరుమల తిరుపతి దేవస్థానంలో మాదిరిగానే టీటీడీ అర్చక బృంధం అధ్వర్యంలో మూడు రోజుల పాటు శాస్త్రోక్తంగా శతకలశాభిషేకం, హోమం, పవిత్ర ప్రతిష్ట తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. స్వామి వారికి విశేష అలంకరణలతో అష్టదశ పాద పద్మారాధన సేవ నిర్వహించారు. 108 వెండి పుష్పాలతో స్వామివారికి ఓం నమో శ్రీ వేంకటేశాయ నమః అంటూ అర్చకులు అష్టోత్తర శతనామార్చన వైభవోపేతంగా నిర్వహించారు. అనంతరం శ్రీవేంకటేశ్వ స్వామివారి పవిత్ర మండపంలోని యాగశాలకు వేంచేపుచేశారు. అక్కడే హోమాలు తదితర మిగతా 2లో

# పరిగి దిశ మారుస్తా

**ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి హామీ**

**పరిగి, జూలై 22 ప్రభాతవార్త :** వికారాబాద్ జిల్లా, పరిగి పట్టణం, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం మహిళా సంఘాలతో నిర్వహించిన సమావేశంలో డిసిసి అధ్యక్షులు, పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి పాల్గొన్నారు..పరిగి మున్సిపాలిటీకి చెందిన మహిళా సమాఖ్య సంఘాలకు కోటి 50లక్షల రూపాయల బ్యాంకు లింకేజ్ రుణాల చెక్కులనూ, పావలా వడ్డీకీ15 లక్షల రూపాయల చెక్కులను పంపిణీ చేశారు. పరిగి మున్సిపాలిటీ పరిధికి చెందిన 665 మంది లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డుల ప్రొసీడింగ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పరిగి ప్రాంతం దిశ మారేలా అభివృద్ధి చేస్తున్నామని తెలి పారు. పేద, మధ్య తరగతి విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయి విద్య ను అందించాలనే లక్ష్యంతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటులో భాగంగా, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో పరిగి పట్టణం విద్యారణ్యపురిలో 200 కోట్లతో రెసిడెన్షియల్ స్కూల్ ను నిర్మించడం జరుగుతుందని, రూ.27 కోట్ల వ్యయంతో 30 పడకల ఆసుపత్రిని 100 పడకల స్థాయికి విస్తరించే పనులు ప్రారంభమయ్యాయని పేర్కొన్నారు.. రూ.5 కోట్లతో మిగతా 2లో



చెరువును పరిశీలిస్తున్న ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి

# అన్నోజిగూడలో గంజాయి విక్రయాలు

**ఎనిమిది కిలోలు పట్టివేత**

**నలుగురు నిందితులపై కేసు నమోదు**

**ఘట్‌కేసర్ రూరల్, జూలై 22, ప్రభాత వార్త:** అక్రమంగా రవాణా చేస్తున్న 8 కిలోల ఎండు గంజాయిని స్వాధీనం చేసుకుని నలుగురు యువకులను అరెస్టు చేసి కోర్టుకు రిమాండ్‌కు తరలించిన సంఘటన పోచారం ఐటీ కారిడార్ పోలీస్‌స్టేషన్ పరిధిలో మంగళవారం చోటు చేసుకుంది. సంఘటన వివరాలు పోచారం ఐటీ కారిడార్ పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. ముందస్తు విశ్వసనీయ సమాచారం అందుకున్న పోలీసులు అన్నోజిగూడ ఓఆర్ఆర్ సబ్‌రోడ్డు డిమార్ట్ సమిపంలో వాహనాలు తనిఖీ చేస్తుండగా పల్సర్ మోటార్‌బైక్ (ఎపి 29బిఎక్స్7914 )పై ముగ్గురు యువకులను ఆపి బ్యాగులు తనిఖీ చేయగా నల్లని బ్యాగులో దాదాపు 8 కిలోల ఎండు గంజాయి ఉన్నట్లు పోలీసులు తెలిపారు. పట్టుబడిన గంజాయిని కాప్రా బాలాజీనగర్‌కు చెందిన ముగ్గురు యువకులు ఎం. చంద్రశేఖర్ ( 21), బి.అభిరామ్ ( 21), షేక్ సోహైల్ ( 20), వీరంతా గంజాయికి ఆలవాటు పడినట్లు తెలిపారు. దీంతో గంజాయిని సేకరించి అధిక ధరకు ఇతరులకు విక్రయించడానికి కొత్తగూడెం జిల్లా రామవరం గ్రామం నుండి చల్లూరి రవికాంత్‌కు ఏనిమిది వేల రూపాయలు చెల్లించి కోనుగోలు చేసినట్లు తెలిపారు. కోనుగోలు చేసిన గంజాయిని నగర శివారు ప్రాంతాల్లో గంజాయికి ఆలవాటు పడిన గంజాయి ప్రియులకు అధిక ధరకు విక్రయిస్తున్నట్లు నిందితులు పోలీసుల విచారణలో తెలిపినట్లు పోలీసులు తెలిపారు. పట్టుబడిన నిందితుల నుండి 8 కిలోల ఎండు గంజాయితో పాటు పల్సర్ మోటార్ సైకిలు, సెల్‌ఫోన్‌ను స్వాధీనం చేసుకుని నలుగురు నిందితులపై కేసు నమోదు చేశామన్నారు.



నృత్యాలు చేస్తున్న గిరిజన మహిళలు

## తండాలో గిరిజన సంబురం

**సాంప్రదాయబద్ధంగా శీతల భవాని పండుగ**

2

## అప్పులు రుద్దినా ఆదుకుంటున్నాం

(మొదటి పేజీ తరువాయి)

మహిళలను విస్మరించలేదని గుర్తు చేశారు. పదేళ్ల పాలనలో ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వని దుస్థితి గత ప్రభుత్వానిదని ఆరోపించారు. ప్రస్తుత ప్రభుత్వం ఈనెల 25 నుండి నూతన రేషన్ కార్డులను పంపిణీ చేస్తుందని స్పష్టం చేశారు. షాద్‌నగర్ నియోజకవర్గాన్ని ఎమ్మెల్యే శంకర్ ఎంతగానో అభివృద్ధి చేస్తున్నాడని, అతనే నియోజకవర్గ ప్రజల భవిష్యత్తుకు భరోసా అన్నారు. ముఖ్యమంత్రితో కొట్లాడి అభివృద్ధి పనులను సాధించడంలో ఆయన ముందుకు వరుసలో ఉంటారని అన్నారు. కేసీఆర్ పాలనలో మహిళా శక్తి పూర్తిగా నిర్వీర్యమైందని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. బంగారు తెలంగాణ అని చెప్పి బాతు గుడ్డు కూడా ఇవ్వలేదని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి, స్థానిక నాయకులు, మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అక్షర కాంతులకే మా తొలి ప్రాధాన్యత

(మొదటి పేజీ తరువాయి)

కాలయాపన చేశారే తప్ప ఒరగబెట్టిందేమీ లేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్, నాయకులు కృష్ణారెడ్డి, చెన్నయ్య, శ్రీకాంత్ రెడ్డి, బాలరాజు గౌడ్, చెంది తిరుపతిరెడ్డి, ముబారక్ అలీ, జమ్రుద్‌ఖాన్, మహ్మద్ ఇబ్రహీం, రఘు నాయక్, అందె మోహన్, మహబూబ్, వీర్లపల్లి అన్వర్, ఏఎంసీ డైరెక్టర్లు కరుణాకర్, మల్లేష్, గ్రంథాలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ మదన్‌మోహన్ రెడ్డి, మసూద్‌ఖాన్, ఉర్దూ పాత్రికేయుడు మన్సూర్ అలీ ఖాన్, దంగు శ్రీనివాస్ యాదవ్, దిలీప్, గంగమోని సత్తయ్య, సయ్యద్ ఖదీర్, నక్క బాలరాజ్ గౌడ్, మంగులాల్ నాయక్, సుదర్శన్ గౌడ్, క్యూసెట్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఆకస్మికంగా వచ్చి.. అన్నీ చూసి

(మొదటి పేజీ తరువాయి)

ప్రశాంత్ తదితరులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం కలెక్టర్ ఆలయంలో పద్మావతి సమేత శ్రీవేంకటేశ్వర స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వరహస్వామి ఆలయ ప్రాంగణంలోని యాగశాలలో నిర్వహిస్తున్న హోమం కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ధర్మకర్తలు నందారం శ్రీనివాస్, రత్నం, మధు తదితరులు కలెక్టర్, అదనపు కలెక్టర్‌లకు శాలువాతో సత్కరించి స్వామివారి తీర్థప్రసాదాలను అందించారు. ఈ సందర్భంగా కడా ప్రత్యేక అధికారి వెంకట్‌రెడ్డి, ఎంపీడీఓ ఉశశ్రీ, మున్సిపల్ కమీషనర్ బలరాంనాయక్ తదితరులు ఉన్నారు.

## వసతి గృహాలపై ప్రత్యేక చొరవ తీసుకోవాలి

(మొదటి పేజీ తరువాయి)

గృహాలు, గురుకుల విద్యాలయాలలో మౌలిక వసతులు, సరైన త్రాగునీటి వసతిని, నాణ్యమైన సరుకులు అందుతున్నాయో లేదో తెలుసుకుని, ఆయా సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందించే విధంగా ప్రత్యేక చొరవ చూపాలని, అదే విధంగా విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం ఉన్నా అధికారులే బాధ్యత వహించాలని ఆయన అన్నారు. కిచెన్ ను వారానికి ఒకసారి శుభ్ర పరుచుకోవాలని అన్నారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ హెచ్చరించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను వేగవంతం చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఇండ్ల నిర్మాణ పురోగతిని బట్టి చెల్లించాల్సిన డబ్బులను లబ్ధిదారులకు వెంటనే అందజేయాలన్నారు. ఎక్కడైనా ఇసుక సమస్య వస్తే ఆయా మండలాలలోని అధికారుల దృష్టికి తీసుకురావాలని ఆయన సూచించారు. వన మహోత్సవంలో భాగంగా శాఖల వారిగా ఇచ్చిన లక్ష్యాలను వెంటనే పూర్తి చేయాలని అయన అన్నారు. పాఠశాలు, కళాశాలల్లో వంద శాతం. మొక్కలు నాటాలని అధికారులను ఆదేశించారు. ఇందులో భాగంగా పెద్ద మొత్తంలో ఈత మొక్కలను పెంచేందుకు సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు.

## వైభవంగా ముగిసిన పవిత్రోత్సవాలు

(మొదటి పేజీ తరువాయి)

వైదిక కార్యక్రమాలు చేపట్టారు. ఉదయం వేళల్లో స్వామివారి వేడుకగా స్నపన తిరుమంజనం నిర్వహించారు. పాలు, పెరుగు, తేనే, చందనం, పసుపు తదితర సుగంధద్రవ్యాలతో విశేషంగా స్వామివారికి అభిషేక పూజలు నిర్వహించారు. అనంతరం రాత్రి వరకు యాగశాలలో విశేష హోమాలు, వైదిక కార్యక్రమాలు నిర్వహించారు. సోమవారం రాత్రి తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి పవిత్రోత్సవాల్లో పాల్గొని స్వామివారిని దర్శించుకోగా మంగళవారం నిర్వహించిన పవిత్రోత్సవాలకు కడా ప్రత్యేక అధికారి వెంకట్‌రెడ్డి, ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మేన్ కల్వ సుజాత తదితరులు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం స్వామివారిని విశేషఅలంకరణలతో తిరుచ్చి ఉత్సవం నిర్వహించారు. స్వామివారి పవిత్రోత్సవాల ముగింపు ప్రత్యేక పూజలకు కొడంగల్‌తో పాటు పరిసర గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి దర్శించుకున్నారు. కాగా శ్రీవేంకటేశ్వర స్వామివారి పవిత్రోత్సవాల్లో భాగంగా ఆలయ ధర్మకర్తలు నందారం మధు మూడు రోజుల పాటు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

## పరిగి దిశ మారుస్తా

(మొదటి పేజీ తరువాయి)

మున్సిపల్ భవనం, పరిగి పట్టణంలో 2 కోట్ల రూపాయల ఎమ్మెల్యే నిధులతో రోడ్లు, రూ. 20 లక్షలతో సీసీ కెమెరాలను ఏర్పాటు చేస్తామన్నారు..కొత్తకుంట చెరువులో కొన్నేళ్ల తర్వాత అలుగు పారిన సందర్భంగా స్థానిక నాయకులతో కలిసి గంగా హారతి కార్యక్రమాన్ని నిర్వహించారు. చెరువు కట్ట నిర్మాణ పనులు సాగుతున్నాయని, మినీ ట్యాంక్ బండ్ తరహాలో తీర్చిదిద్దామని ఎమ్మెల్యే అన్నారు. కార్యక్రమంలో ఎమ్మార్ఓ వేంకటేశ్వరీ, ఎంపిడిఓ కరీం, పరిగి మార్కెట్ కమిటీ చైర్మన్ పరశురాం రెడ్డి, కుల్కచర్ల మార్కెట్ కమిటీ చైర్మన్ ఆంజనేయులు ముదిరాజ్, పట్టణ అధ్యక్షులు ఎర్రగడ్డ పల్లి కృష్ణ, డిసిసి ఉపాధ్యక్షులు లాల్ కృష్ణ, డిసిసి ప్రధాన కార్యదర్శి హనుమంతు ముదిరాజ్, దోమ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మాలి విజయ్ కుమార్ రెడ్డి, పూడూరు మండల అధ్యక్షుడు సురేందర్, మహమ్మదాబాద్ అధ్యక్షుడు కేఎం నారాయణ, గండీడ్ మండలాధ్యక్షుడు జితేందర్ రెడ్డి, చౌడాపూర్ మండల అధ్యక్షుడు అశోక్ కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## బోరుమంటున్న తాండూరు

(మొదటి పేజీ తరువాయి)

ఆటంకాలు ఏర్పడ్డాయి. ఉదయం 11 గంటల వరకు నిత్యావసర సరకులు కూడా వారికి అందలేకపోయాయి. ఎమ్మెల్యే చొరవతో చిలుకవాగు నిర్మాణ పనులు ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి చొరవ తీసుకుని చిలుకవాగు నిర్మాణానికి రూ.40 కోట్లు మంజూరు చేయించారు. సుమారు మూడు నెలలుగా పనులు ప్రారంభమైనాయి. అయితే, ఈ పనులు కొన్ని చోట్ల నిబంధనలకు విరుద్ధంగా సాగుతున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. వర్షాకాలం కంటే ముందే కాల్వ పనులు పూర్తి చేసే ఈసారి ముంపు నుంచి తప్పించుకునే వీలు అయ్యేది. కానీ ఆరంభం నుంచి రాజకీయ ఒత్తిళ్లు రావడం వల్ల కాల్వ పనుల నిర్మాణానికి జాప్యం జరిగింది.

## 27న భవ్య కావడి యాత్ర

**చార్మినార్, జూలై 22 ప్రభాతవార్త :** భాగ్యనగర్ కావడి సేవా సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 27వ తేదీ ఆదివారం ఉదయం 6.21 గంటలకు చార్మినార్ శ్రీ మహదేవ్ మందిరం నుంచి ప్రారంభం అవుతుందని సంఘం ప్రతినిధులు తెలిపారు. కావడి యాత్రకు సంబంధించిన ఏర్పాట్లను మంగళవారం పరిశీలించారు.



# మణికొండలో 'గాజులు-గోరింటాకు' మహోత్సవం

**నార్సింగి, జూలై 22 ప్రభాతవార్త :** ఆషాడమాసంను పురస్కరించుకొని మాంగళ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం మణికొండలోని అల్కాపూర్ టౌన్‌షిప్‌లో మహిళలంతా కలిసి "గాజులు-గోరింటాకు" మహోత్సవంను వైభవంగా జరుపుకున్నారు. డాక్టర్ బత్తిని కీర్తిలత గాగౌడ్ నేతృత్వంలో ఈ వేడుక కన్నుల పండువగా సాగింది. పెద్ద సంఖ్యలో మహిళలు ఈ వేడుకలో పాల్గొని ఒకరికి ఒకరు గాజులు-గోరింటాకులు పెట్టుకొంటూ, రాగయుక్తంగా భక్తిగీతాలాపన చేస్తూ సంతోషానందాల జడివానలో తడిసి సంబరపడ్డారు. ఈ సబురానికి మణికొండ మున్సిపల్ బిఆర్ఎస్ అధ్యక్షులు సీతారాం ధూళిపాళ సతీ సమేతంగా హాజరై మన సంస్కృతి, సాంప్రదాయాలను భావి తరాలకు అందించేలా వేడుకలు చేసుకోవడంను అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గాజులు-గోరింటాకు మహిళల రక్త ప్రసరణను నియంత్రించి, వారిలో ఆరోగ్యంను పెంచేందుకు ఉపకరిస్తాయన్నారు. చేతులకు మట్టి గాజులు, గోరింటాకు, కాళ్లకు పట్టీలు, మెట్టెలు, మెడలో నల్లపూసలు, నుదుట సింధూరం, ముక్కు పుడక, చెవులకు కమ్మలు, జుంకాలు ఇలా ప్రతీ ఒక్కటీ ఏ మహిళ ధరిస్తుందో ఆమె ఒంటిపై అమ్మవారి శక్తి వచ్చి చేరుతుందన్నారు. సనాతన హైందవ ధర్మంలో ఆచరించే ప్రతీ వేడుక వెనుకాల ఆరోగ్య రహస్యం ఉందని, ప్రజల ఆరోగ్యంను ఇనుమడింప చేసేందుకే మన మహర్షులు పండగలు, ఆచారాలు, సాంప్రదాయాలు మనకు వారసత్వంగా అందజేశారని వివరించారు. ప్రకృతిని ఆరాధించడం, పూజించడం హైందవ ధర్మంలో అగుడగునా ఉంటుందన్నారు. సృష్టిలోని 84. లక్షల జీవరాశులలో మిగితా వన్నీ ప్రకృతి సిద్ధంగా జీవిస్తుండగా విచక్షణా జ్ఞానం ఎక్కువైన మానవుడు మాత్రం ప్రకృతికి విరుద్ధంగా, సహజ వనరులను నాశనం చేస్తూ, సకల భోగ, భాగ్యాల కోసం పాకులాడుతున్నాడని తెలిపారు. ప్రతీ ఒక్కరూ కోరికలకు కళ్లెం వేసుకొని, ఉన్నంతలో సంతృప్తి చెందడంను అలవాటు చేసుకుంటే కట్టె కాలే వరకు ఆరోగ్యంగా జీవిస్తామన్నారు.



మణికొండ అల్కాపూర్ టౌన్‌సిప్‌లో ఆషాడమాసం గోరింటాకు, గాజుల మహోత్సవంను జరుపుకుంటున్న మహిళల దృశ్యం

# నగర కేంద్ర గ్రంథాలయంలో బోనాలు ఉత్సవాలు

**చిక్కడపల్లి, జూలై 22 ప్రభాతవార్త:** అశోక్‌నగర్ నగర గ్రంథాలయ సంస్థ ఆవరణలో ఉన్న రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయంలో బోనాలు ఉత్సవాలు మంగళవారం అంగరంగ వైభవోపేతంగా జరిగాయి. కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా సంస్థ చైర్మన్ కేసిరెడ్డి ఉపేందర్ రెడ్డి, కార్యదర్శి పి.పద్మజ హాజరై అమ్మవారికి పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో గ్రంథాలయం ఉద్యోగులు వెంకటేశ్వర్ రెడ్డి, అవినాష్ రావు, వెంకటేష్ యాదవ్, బొల్లం మహేందర్, రామ్మోహన్ , మహేందర్, కృష్ణారెడ్డి, వరప్రసాద్, పిడి మహేష్, యాదమ్మ, చంద్రకళ, ప్రతిభారెడ్డి, శుక్లాదేవి, జంగారెడ్డి, హరిబాబు, శ్రీనివాసు, జానకి రామ్ , సూర్య ప్రకాష్, ముత్యం, మహేష్, ఔట్సోర్సింగ్ ఉద్యోగస్తులు శ్రీకాంత్, రామానుజ రెడ్డి, సుగ్రీవు, బాలాజీ, రిటైర్డ్ ఉద్యోగస్తుల సంఘం అధ్యక్షులు కొక్కుల దేవేందర్, బుచ్చయ్య, శివయ్య, సుజాత, లలిత, సరస్వతి, గ్రంథాలయ ఉద్యోగులు దాతలు. విశ్రాంతి ఉద్యోగస్తులు అమ్మవారి బోనాలు జయప్రదం చేశారు ఈ కార్యక్రమాన్ని గ్రంథాలయ చైర్మన్ శ్రీ కేసిరెడ్డి ఉపేంద్రరెడ్డి మరియు కార్యదర్శి శ్రీమతి పద్మజా గారి ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు.



బోనాలు ఉత్సవాల్లో పాల్గొన్న గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఉపేందర్‌రెడ్డి, కార్యదర్శి పద్మజ

## విద్యుత్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి పోరాటం : అరెపల్లి మోహన్

**చిక్కడపల్లి, జూలై 22 ప్రభాతవార్త:** విద్యుత్ ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి అంకిత భావంతో నిజాయితీగా పనిచేస్తుందని తెలంగాణ విద్యుత్ ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే అరెపల్లి మోహన్ అన్నారు. తెలంగాణ విద్యుత్ ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర సర్వసభ్య సమావేశం మంగళవారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య కళానిలయం లో జరిగింది. సమావేశం లో అరెపల్లి మోహన్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.అర్.అంబేద్కర్ అందించిన బోధించు, సమీకరించు పోరాడు అనే సిద్ధాంతం తో తెలంగాణ విద్యుత్ ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం పని చెస్తుందన్నారు. అంబేద్కర్ వాదులు అపదలో వున్న వారికి అండగా వుండాలన్నారు. సంఘాన్ని, నాయకత్వాని మరింత పటిష్ఠంగా మారాలన్నారు. దానయ్య గారి నాయకత్వం లో తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల సంఘం అంకితబావంతో పనిచేస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యులు నేనావత్ రాంబాబు నాయక్ మాట్లాడుతూ రాజ్యాంగాన్ని అంబేద్కర్ రాయకపోతే మనం ఎక్కడ వుందుమొ అర్థం చెసుకొవాలన్నారు. ఎస్సీ, ఎస్టీ లకు ఎక్కడ అన్యాయం జరిగిన బాధితులకు కమిషన్ అండగా వుంటదన్నారు. ఉద్యోగుల నియామకాలలో, బదిలీలలో, పదోన్నతులలో ఎస్సీ ఎస్టీ లకు అన్యాయం జరిగితే సహించబొమన్నారు. ఉద్యోగులకు కమిషన్ అండగా వుంటదన్నారు. ఈ కార్యక్రమం లో దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం అందించిన రిజర్వేషన్ ల ద్వారా ఉద్యోగం పొందిన వారు సమాజ మార్పుకు కృషి చేయాలన్నారు. ఈ సమావేశం లో సంఘం రాష్ట్ర నేతలు రామస్వామి, రౌతు రమేష్ ,వివిధ జిల్లా ల ప్రతినిధులు పాల్గొన్నారు. రాష్ట్ర సెక్రటరి జనరల్ సెక్రటరీగా దానయ్య ఎన్నితెలంగాణ విద్యుత్ ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం సెక్రటరీ జనరల్ బక్క దానయ్య ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మాజీ సెక్రటరీ జనరల్ గా వున్న మాతంగి శ్రీనివాస్ ను తొలగించారు. సంఘం గౌరవ అధ్యక్షుడిగా మాజీ డిప్యూటీ సిఎం తాటికొండ రాజయ్య, అధ్యక్షుడిగా మాజీ ఎమ్మెల్యే అరెపల్లి మోహన్ ను ఎన్నుకున్నారు. ఎన్.పి.డి.సిఎల్ కంపెని సెక్రటరీ జనరల్ గా అరెపల్లి శ్రీ నివాస్, అధ్యక్షుడిగా రామస్వామిలను ఎన్నుకున్నారు. ఎన్నికల అధిఅకారులు గా ఎడిఇ రాందాస్, సుధాకర్ లు వ్యవహరించారు.



సమావేశంలో ప్రసంగిస్తున్న మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్

### ప్రధాని మోడీ అభివృద్ధిని గడప గడపకు తీసుకెళ్ళండి

**నార్సింగి, జూలై 22 ప్రభాతవార్త :** భారత ప్రధాని నరేంద్ర మోడి దేశాభివృద్ధికి అమలు చేస్తున్న సంక్షేమాభివృద్ధి కార్యక్రమాలను గడప గడపకు తీసుకెళ్లాలని రాష్ట్ర నాయకులు అంజన్ కుమార్‌గౌడ్ పేర్కొన్నారు. మంగళవారం నార్సింగి మున్సిపాలిటీ బిజెపి అధ్యక్షులు మెండె నాగేష్ యాదవ్ అధ్యక్షతన నూతన కమిటీని ప్రకటించారు. ఈ సందర్భంగా అంజన్ కుమార్ మాట్లాడుతూ భూత్ స్థాయిలో పార్టీని బలోపేతం చేయడంపై నూతన కమిటీ సభ్యులు శక్తివంచన లేకుండా కష్టపడాలన్నారు. పార్టీ ఉంటేనే పదవులు వస్తాయని, బిజెపి పట్ల ప్రతీ ఇంట్లో అభిమానులున్నారని, వారిని కలిసి వస్తే చాలు బిజెపి బలోపేతం అవుతుందన్నారు. నార్సింగి మున్సిపల్ కమిటీ ఉపాధ్యక్షులుగా కిరణ్ కుమార్, శేఖరప్ప, శ్రీనివాస్, డి.మంగ, ప్రధాన కార్యదర్శిలుగా అనిల్ కుమార్, బ్రహ్మాచారి, కార్యదర్శిలుగా రాజేందర్, చెన్నయ్య, సునీత, కోశాధికారిగా రవి యాదవ్, సభ్యులు భాస్కర్, మల్లేష్, కృష్ణ, మల్లేష్ యాదవ్, రాజ్ కిరణ్ తదితరులు ఎంపికయ్యారు. ఈ సమావేశంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు నరేందర్‌రెడ్డి, ఓబీసీ మోర్చా అధ్యక్షులు లక్ష్మీనారాయణ, రాజేంద్రనగర్ అసెంబ్లీ కన్వీనర్ మహాలింగం గౌడ్, నార్సింగి మున్సిపల్ మాజీ అధ్యక్షులు బిక్షపతి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# తండాలో ఘనంగా గిరిజన సంబురం

**శామీర్‌పేట, జూలై 22, ప్రభాతవార్త :** లక్ష్మాపూర్ తండ గ్రామంలో బంజారా ఆరాధ్య దైవం శీతల భవాని పండుగను గిరిజనులు (లంబాడీలు-బంజారాలు) సాంప్రదాయబద్ధంగా జరుపుకున్నారు. మంగళవారం మూడుచింతలపల్లి మండలంలోని లక్ష్మాపూర్ తండ గ్రామంలో శీతల భవాని పండుగను గిరిజన ప్రజలు (తండా వాసులు) ఘనంగా అంగరంగ వైభవంగా భక్తి శ్రద్ధలతో ఆటపాటలతో జరుపుకున్నారు. ఈ పండుగ ద్వారా వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలని, పాడి పశువుల సంపదతో పాటు ప్రజలు ఆరోగ్యంగా సుఖ శాంతులతో క్షేమంగా ఉండాలని బంజారాలు ప్రతి ఏటా ప్రకృతి దేవతలను పూజించటం జరుగుతుందని పేర్కొన్నారు. తండావాసులంతా బంజారా సాంప్రదాయ దుస్తుల్లో తండా ప్రధాన కూడల్లో నృత్యాలు చేస్తూ గిరిజన పాటలు పాడుతూ శీతల భవాని అమ్మవారికి నైవేద్యంను సమర్పించటం జరిగిందని తండావాసులు పేర్కొన్నారు. ఈ సారి వర్షాలు బాగా కురవాలని కోరుతూ అమ్మవారికి పూజలు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా గిరిజన యువజన సంఘం నాయక్ గుగులోత్ వెంకటేశ్‌నాయక్, మాజీ ఎంపిటిసి సభ్యులు సక్రిలక్ష్మణ్‌నాయక్, అంజినాయక్, రఘునాయక్, హీరాలాల్‌నాయక్, సికిందర్‌నాయక్, బాణ్యనాయక్, పాండునాయక్, తదితరులు పాల్గొన్నారు.

### పారిశుధ్య నిర్వహణలో ప్రత్యేక దృష్టి సారించాలి -డిప్యూటీ కమిషనర్ రవి కుమార్



**అత్తాపూర్ జూలై22, ప్రభాతవార్త :** ప్రధాన రహదార్ల పారిశుధ్య నిర్వహణలో ప్రత్యేక దృష్టి సారించాలని రోడ్లన్ని ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని సిబ్బందికి రాజేంద్రనగర్ డిప్యూటీ కమిషనర్ రవికుమార్ సూచించారు. మంగళవారం రాజేంద్రనగర్ సర్కిల్ కార్యాలయంలో పారిశుధ్య మెరుగుదలపై ఎస్ఎఫ్ఎలు, జావన్స్, ఎఎంహెచ్‌లతో డీసీ రవి కుమార్ సమీక్షా సమావేశం నిర్వహించారు. రోడ్లపై చెత్త వేయడంపై జరిమానాలు విధించడం ఎస్ఎటి ఆటోలతో ఒప్పందం, ఆర్‌డబ్ల్యుఎలతో సమావేశం ఫిర్యాదులను సకాలంలో పరిష్కరించడంపై చర్చించారు. అనంతరం డిసి మాట్లాడుతూ....రోడ్లను శుభ్రంగా ఉంచడంలో చర్యలు తీసుకుంటూ అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. పారిశుధ్య నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో జిహెచ్ఎంసి సిబ్బంది, పాల్గొన్నారు.

## అగర్వాల్ సమాజ్‌కు సలహాదారుల నియామకం



నూతనంగా ఎన్నికైన సలహారులు

**సైఫాబాద్, జూలై 22 ప్రభాతవార్త:** రాష్ట్రంలో తెలంగాణ అగర్వాల్ సమాజ్‌ను మరింతగా పటిష్ఠ పరచడానికి, ప్రజలకు విశేషమైన సేవలు అందించడానికి కొత్తగా 5 గురు సలహాదారులను నియమించినట్లు సమాజ్ రాష్ట్ర అధ్యక్షుడు అనిరుధ్ అగర్వాల్ చెప్పారు. నియమితులైన వారిలో బద్రివిశాల్ బన్సాల్, చంద్రకాంత్ దకోటియా, డాక్టర్ అంజనీకుమార్ అగర్వాల్, వినోద్ అగర్వాల్, హరీష్‌గుప్తా ఉన్నారు. సలహాదారుల నాయకత్వంలో సమాజం దాని పురోగతిలో చాల సహాయం పొందుతుం దని అనిరుధ్‌గుప్తా చెప్పారు. సమాజ్‌లో 18 సంవత్స రాల కంటే ఎక్కువ వయసు ఉన్నవారికి సభ్యత్వం కల్పించడం, తక్కువ వయసు ఉన్నవారికి ఉచితంగా సభ్యత్వం కల్పించడం వంటి అంశాలపై చర్చించడం జరుగుతుందని, ఉద్యోగుల కోసం ప్రివిలేజ్ కార్డును అందించడంపై దృష్టి సారిస్తామన్నారు.

# పెన్షనర్లకు నగదు రహిత వైద్య సేవలు అమలు చేయాలి

**చిక్కడపల్లి, జూలై 22 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్లకు ప్రభుత్వము మాట యిచ్చిన ప్రకారము నగదు రహిత వైద్య సేవలు ఇ.హెచ్.ఎస్. ద్వారా వెంటనే ప్రారంభించాలని పెన్షనర్ల పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డు ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు జి. దామోదర్ రెడ్డి, రాష్ట్ర సెక్రటరి జనరల్ సి. చంద్రశేఖర్ లు డిమాండ్ చేశారు. మంగళవారం బాగ్‌లింగంపల్లి ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. ప్రతి ఉద్యోగి పెన్షన్ నెలకు 500 మినహా యించి అంతే మొత్తాన్ని రాష్ట్ర ప్రభుత్వం భరించి నగదు రహిత సేవలు అందిస్తామని జూన్ 5న జరిగి రాష్ట్ర మంత్రి వర్గ సమావేశములో నిర్ణయించి ప్రకటించిన విష యాన్ని వారు గుర్తుచేసి, 45 రోజులు గడిచినా ఇంత వరకు ప్రభుత్వం ఎలాంటి చర్యలు చేపట్టక పోవడం విచారకరమని తెలిపారు. ముఖ్యంగా పెన్షనర్లకు ఆరోగ్య సమస్యలు ఎక్కువగా వుంటాయని, ఆస్పత్రులలో అయ్యే ఖర్చును భరించలేక పోతున్నారని తెలిపారు. కొంతమంది అధిక బిల్లులకు భయపడి సరియైన వైద్యం చేయించు కొనక మరణించిన సందర్భాలు కూడా వున్నాయని వాపో యారు. అదే విధంగా నాలుగు డి.ఆర్. ల విడుదల, పి.ఆర్.సి. అమలు పైకూడా వెంటనే చర్యలు తీసుకోవా లని డిమాండ్ చేశారు. పెన్షనర్ల సమస్యలపై పెన్షనర్ల సంఘంతో చర్యలు జరుపడానికి ఒక కమిటి నియమిం చాలని విజ్ఞప్తి చేశారు. తమ సమస్యలు పరిష్కరించకపోతే తీవ్రస్థాయిలో ఆందోళన వ్యక్తం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులున్నారు.



ప్రసంగిస్తున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డు ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు జి. దామోదర్ రెడ్డి

## డ్రైవర్లు రోడ్డు భద్రతా సూత్రాలను పాటిస్తూ విధులు నిర్వహించాలి : ఈడి రాజశేఖర్

**కంటోన్మెంట్, జూలై 22 ప్రభాతవార్త:** డ్రైవర్లు ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటిస్తూ ప్రయాణికులకు సురక్షితంగా వారి వారి గమ్య స్థానాలకు చేర్చేందుకు ఏకాగ్రతతో విధులు నిర్వహించాలని ఉత్తర మండలం ట్రాఫిక్ ఏసిపి శంకర్ రాజు, గ్రేటర్ హైదరాబాద్ జోన్ ఈడి ఏ.రాజశేఖర్‌లు తెలిపారు. రోడ్డు ప్రమాదాలు, నివారణ అంశంపై మంగళవారం సికింద్రాబాద్ జెబిఎస్‌లోని ఆర్.ఎం. కార్యాలయంలో ఆర్టీసి డ్రైవర్లకు నిర్వహించిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ అవగాహన సదస్సులో ఆయన పాల్గొని పలు సూచనలు ఇచ్చారు. డ్రైవర్లు జాగ్రత్తగా వాహనాలను నడపాలన్నారు. నిర్లక్ష్యంగా వాహనాలు నడిపితే ప్రమాదాలకు దారి తీస్తుందనా న్నరు. మద్యం సేవించి వాహనాలు నడపకూడదన్నారు. సిగ్నల్స్ జంపింగ్, రాస్ డ్రైవింగ్ ప్రమాదకరమన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ డిపో లలో పనిచేస్తున్న 55 మంది డ్రైవర్లు పాల్గొన్నారు. ఈ కార్య క్రమంలో సికింద్రాబాద్ ఆర్.ఎం.సుచరిత, కంటోన్మెంట్ డిఎం సుధాకర్ రావ్, సూపర్ వైజర్ జ్ఞానేశ్వర్, కాలేశ్వర్, వెంకట్ ప్రసాద్



రోడ్డు భద్రతలపై సికింద్రాబాద్ జెబిఎస్‌లో ఆర్టీసి డ్రైవర్ల అవగాహన సదస్సులో ప్రసంగిస్తున్న ఏసిపి శంకర్ రాజు

## మహాకవి దాశరథి కృష్ణమాచార్య జయంతి



దాశరథి కృష్ణమాచార్య చిత్ర పటానికి నివాళులు అర్పిస్తున్న ఎర్రబెల్లి సతీష్ రావు

**కెపిహెచ్బి కాలనీ, జూలై 22, ప్రభాతవార్త**

నా తెలంగాణ కోటి రతనాల వీణ అని ఎలుగెత్తి చాటిన మహాకవి దాశరథి కృష్ణమాచార్య జయంతి వేడుకలు ఎల్లమ్మ బండలో మంగళవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావు దాశరథి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.

## మారుతీనగర్‌లో పార్కు స్థలాన్ని కాపాడాలి : బిఆర్ఎస్



మణికొండ మారుతీనగర్ కాలనీలో పార్కు ప్రారంభోత్సవంకు ఉపయోగించిన శిలాఫలకంను చూపిస్తున్న బిఆర్ఎస్ నాయకులు

**నార్సింగి, జూలై 22 ప్రభాతవార్త :** మణికొండలోని మారుతీనగర్ కాలనీలో పార్కుకు కేటాయించిన స్థలం కబ్జాకు గురైందని బిఆర్ఎస్ పార్టీ నాయకుల బృందం పేర్కొంది. మంగళవారం 2012.లో పార్కు ప్రారంభం సమయంలో వేసిన శిలాఫలకంను పరిశీలించారు. 1100.గజాల స్థలంను పార్కుకు కేటయించగా అందులో 500. గజాల స్థలం కబ్జార్పణం అయ్యిందని, ఓ బిల్డర్ దర్జాగా భవనంను నిర్మించుకున్నాడని బృందం సభ్యులు పేర్కొన్నారు. మారుతీనగర్ కాలనీ రోడ్డు నెంబర్ 2,3లలో ఉన్న 4.విద్యుత్ స్థంభాలతో సహా 500.గజాల స్థలంను కబ్జా చేశారన్నారు. తెలంగాణ రాష్ట్ర పండు అయిన బోనాల వేళ సైతం మారుతీనగర్‌లో మురికి నీరు, చెత్త నిలువ ఉండి దోమలు విపరీతంగా ఉత్పత్తి అవుతున్నా, పట్టించుకునే నాథుడే కరువయ్యాడని తెలిపారు. స్థానికంగా ఉండే అధికారులలో జవాబుదారి తనం కరువైందని, ప్రత్యేక అధికారులు పట్టించుకోవడం లేదని బిఆర్ఎస్ నాయకుల బృందం ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ అధ్యక్షులు సీతారాం ధూళిపాళ, నాయకులు ధన్‌రాజ్, నరేందర్, ఉపేంద్రనాథ్‌రెడ్డి, లక్ష్మణ్‌రావ్, బాబురావ్, మల్లేష్, మాల్యాద్రి నాయుడు, సుమన్, అశోక్ పాల్గొన్నారు.

## మణికొండలో సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యేకు వినతి



మణికొండలో సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యేకు వినతిపత్రం ఇస్తున్న కాంగ్రెస్ నాయకుల దృశ్యం

**నార్సింగి, జూలై 22 ప్రభాతవార్త :**

మణికొండ మున్సిపాలిటీలోని సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మంగళవారం కాంగ్రెస్ నాయకులు రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ అధ్యక్షులు జితేందర్ మాట్లాడుతూ మర్రిచెట్టు రోడ్డు పొడగింపు, రేడియల్ రోడ్డు కనెక్టివిటీ, అల్కాపూర్ కనెక్టివిటీ రోడ్లు, పుప్పాలగూడ పైప్‌లైన్ రోడ్డు, నార్సింగి రోడ్ల విస్తరణ పనులను త్వరగా పూర్తి చేయించాలని ఎమ్మెల్యేకు విన్నవించుకున్నామన్నారు. అలాగే మున్సిపాలిటీలో జరుగుతున్న, చేపట్టబోయే అభివృద్ధి పనులపై కూడా చర్చించామన్నారు. ప్రజల సమస్యలు వేగంగా పరిష్కరించి, కాంగ్రెస్ పార్టీని అట్టడుగు స్థాయి నుంచి బలోపేతం చేసేందుకు ప్రత్యేక ప్రణాళికను రూపొందించుకున్నామని జితేందర్ వివరించారు. వినతిపత్రం అందకున్న తరువాత ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ మీ సమస్యలన్నింటిని త్వరలోనే పరిష్కస్తానని హామీనిచ్చారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో లక్ష్మీ నారాయణ, పురుషోత్తం, అహ్మద్‌షా ఖాన్, ముత్యాలు, మల్లేష్, శ్రవణ్ తదితరులు ఉన్నారు.

## ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి



**అత్తాపూర్ జూలై22, ప్రభాతవార్త :**

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలు, నూతన పిఆర్‌సి, పెండింగ్‌లో ఉన్న ఐదు డిఏలు వెంటనే ప్రకటించి అమలు చేయాలని రాజేంద్రనగర్ మండల అధ్యక్షులు బాలకృష్ణ మదగని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం రాజేంద్రనగర్ మండలంలో వివిధ పాఠశాలల్లో తపస్ (తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం )సభ్యత అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ వివిధ పాఠశాలల్లోనీ ఉపాధ్యాయులు స్పందించి తపస్ లో సభ్యత్వం తీసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ఉపాధ్యాయుల సమస్యలపై పోరాటం చేయడంతో ఎల్లప్పుడు అండగా ఉంటామని అన్నారు. కార్యక్రమంలో మండల జనరల్ సెక్రటరీ .బాలకృష్ణ, మండల మహిళా కన్వీనర్ లీ.విజయమ్మ, కిరణ్. వివిధ పాఠశాలల్లోనీ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### ఇందిరా మహిళా శక్తి సంబరాలకు తరలిన మహిళా సంఘాల సభ్యులు



**కేశంపేట జూలై 22 ప్రభాతవార్త :**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరా మహిళ శక్తి సంబరాలు మంగళవారం షాద్ నగర్ లో నిర్వహిస్తున్న సందర్భంగా మంగళవారం కాంగ్రెస్ పార్టీ కేశంపేట మండలం మహిళా అధ్యక్షురాలు గుండె రాణి ఆధ్వర్యంలో షాద్ నగర్ రెడ్ రోజ్ ఫంక్షన్ హాల్ కు బయలుదేరిన కేశంపేట మండల పరిధిలోని పాపిరెడ్డి గూడ, సంగ్నె గ్రామాలకు చెందిన మహిళా సంఘాల సభ్యులు.

## అమెరిలో అంగరంగ వైభవంగా బోనాలు

**ప్రభాతవార్త, అబిడ్స్ ప్రతినిధి:**

బోనాల ఉత్సవాలను పురస్కరించుకుని అమెరికా వ్యాప్తంగా తెలంగాణ అమెరికన్ తెలుగు అసోసియేషన్(టిటిప) ఆధ్వర్యంలో తెలంగాణ బోనాల పండుగ అలై, బలై జాతర కార్యక్రమాలు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ సంస్కృతిక మహోత్సవాలకు టి.టి.ప వ్యవస్థాపక డాక్టర్ పైలమల్లారెడ్డి, చైర్మన్ డాక్టర్ విజయపాల్‌రెడ్డి, టి.టి.ప అధ్యక్షులు నవీన్‌రెడ్డి మల్లిపెది, టి.టి.ప బృందం సభ్యులంతా సమన్వయంతో స్ఫూర్తిదాయకమైన నాయకత్వాన్ని అందించారు. తెలంగాణ బోనాలు న్యూయార్క్, ఇండియానాపోలిస్, షార్లెట్, న్యూజెర్సీ, అట్లాంటా, సియాటిల్, డల్లాస్, ఫిలడెల్ఫియా, పోర్ట్‌ల్యాండ్‌వంటి పలు రాష్ట్రాల్లో ఘనంగా జరిగాయి. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాన్ని అద్భుతంగా ప్రతిబింబిచాయి. అమెరికాలోని ప్రతి రాష్ట్రంలో బోనాలు, అలై, బలై జాతర కార్యక్రమాలను ఘనంగా నిర్వహించిన రాష్ట్ర టి.టి.ప కవితారెడ్డి, శివరెడ్డి కొల్లా, నర్సింహపెరుక, వైబ్ కమిటి చైర్ నరేంద్రరెడ్డి యారవ, మల్లారెడ్డి, దీపికారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### ప్రశాంత వాతావరణంలో బోనాల ఉత్సవాలు

**బేగంబజార్, జూలై 22 ప్రభాతవార్త:**

ప్రశాంత వాతావరణంలో బోనాల ఉత్సవాలను జరుపుకోవడం ఆనంద దాయకమని తెలంగాణ కాంగ్రెస్ లింగ్విస్టిక్‌సెల్ యూత్ చైర్మన్ మురళీమోహన్‌అశోక్‌సింగ్ అన్నారు. ఆషాడమాసం బోనాల ఉత్సవాల సందర్భంగా మంగళవారం చిన్నబజార్‌లోని అమ్మవారి దేవాలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈకార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

### పాతబస్తీలో వైభవంగా బోనాల జాతర ఉత్సవాలు : ఉమ్మడి దేవాలయాల ఊరేగింపు కమిటీ చైర్మన్ రాఘవేందర్

**చార్మినార్, జూలై 22 ప్రభాతవార్త :**

హైదరాబాద్ పాతబస్తీలో బోనాల జాతర ఉత్సవాలు ప్రశాంతమైన వాతావరణంలో జరిగాయని, బోనాల పండుగ కార్యక్రమాలకు అన్ని విధాల సహకరించిన వివిధ ఆలయాల కమిటీల ప్రతినిధులకు పాతనగర ఉమ్మడి దేవాలయాల ఊరేగింపు కమిటి అధ్యక్షులు గోపిశెట్టి రాఘవేందర్ ధన్యవాదాలు తెలిపారు. పాతబస్తీలో బోనాల జాతర ఉత్సవాలు ఎంతో వైభవంగా జరిగాయని ఆయన తెలియజేశారు. పాతనగరంలో జరిగిన ఆషాడ మాసం బోనాల జాతర ఉత్సవాలకు ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండ ఏర్పాట్లు చేసిన దేవాదాయ, జిహెచ్ఎంసి, విద్యుత్, జల మండలి, పోలీస్ విభాగాల అధికారులు రాఘవేందర్ ధన్యవాదాలు తెలిపారు.

## రేషన్ కార్డుల దరఖాస్తు పరిశీలన పూర్తి చేయాలి

**రంగారెడ్డి అర్బన్, జూలై 22, ప్రభాతవార్త :** రేషన్ కార్డుల కోసం ప్రజాపాలనలో వచ్చిన పెండింగ్ దరఖాస్తుల వెరిఫికేషన్ ప్రక్రియ వారం రోజుల్లోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు.

మంగళవారం జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి రేషన్ కార్డుల జారీ, తదితర అంశాలపై సంబంధిత అధికారులతో టెలీ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజాపాలనలో భాగంగామున్సిపాల్టీలు, మండల పరిధిలో దరఖాస్తులను ఈవారంలోగా వందశాతం పరిశీలన చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ నెల 25 నుంచి ఆగస్టు 10వ తేదీ వరకు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మండలాలు, మున్సిపాలిటీల్లో ంషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాలు ఉన్నందున రేషన్ కార్డుల పరిశీలన వెంటనే వేగవంతం చేయాలని, ఎలాంటి జాప్యం లేకుండా త్వరితగతిన పెండింగ్ లో ఉన్న దరఖాస్తులన్నీ పరిశీలించాలని ఆయన అన్నారు. అర్హులైన వారికి రేషన్ కార్డులు అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ టెలీ కాన్ఫరెన్స్ లో జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి సుజాత, డీపీఓ సురేష్ మోహన్, జిల్లా అధికారులు, ఎంపీడీవోలు, తహసీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు ఉన్నారు.

## అశోక్ కుటుంబాన్ని పరామర్శించిన మందకృష్ణ మాదిగ



**తలకొండపల్లి జూలై22, ప్రభాతవార్త:** తలకొండపల్లి మండల పరిధిలోని గట్టు ఇప్పలపల్లి గ్రామానికి చెందిన ఏదుల అశోక్ (23)అనే యువకుడు సోమవారం నాడు రోడ్డు ప్రమాదాన్ని గురై మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ, జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు టి. ఆచారి తో కలిసి సోమవారం రాత్రి అశోక్ స్వగ్రామం గట్టు ఇప్పలపల్లి గ్రామానికి వెళ్లి అతని కుటుంబ సభ్యులను పరామర్శించారు. సోమవారం నాడు ఆమనగల్ మండల పరిధిలోని విటాయిపల్లి గ్రామ సమీపంలో అమంగల్ హైదరాబాద్ హైవే రోడ్డుపై బైక్ పై వస్తూ ఏదుల అశోక్ ,ఏదుల వెంకటయ్య లు రోడ్డు ప్రమాదానికి గురై ఏదుల అశోక్ అక్కడికక్కడే మృతి చెందారు. ఏదుల వెంకటయ్య తీవ్ర గాయాల గురి కావడంతో హైదరాబాదులోని కామినేని ఆసుపత్రిలో తరలించి చికిత్స జరుపుతున్నారు. విషయం తెలుసుకున్న మందకృష్ణ మాదిగ సోమవారం నాడు ఆమనగల్ పట్టణంలో వృద్ధులు, వికలాంగుల తో పింఛన్ల పెంపు కోసం సమావేశం నిర్వహించడంతో ఆయన ముఖ్య అతిథిగాహాజరైనారు. మీటింగ్ ముగిసిన అనంతరం బీసీ కమిషన్ మాజీ సభ్యులు టి. ఆచారితో తో కలిసి తలకొండపల్లి మండలం గట్టు ఇప్పలపల్లి గ్రామానికి మృతిచెందిన ఏదుల అశోక్ ఇంటికి రాత్రి బయలుదేరి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. చిన్న వయసులో ఏదుల అశోక్ మృతి చెందడం బాధాకరమని వారి కుటుంబానికి తీరని లోటు అని ఈ సందర్భంగా ఆయన ఆవేదన వ్యక్తపరిచారు. ఆయన వెంట తలకొండపల్లి మాజీ సర్పంచ్ పెరుమాళ్ల లలిత జోతయ్య, జర్నలిస్టు నాయకులు తక్కల్లపల్లి రాజేందర్, ఎమ్మార్పీఎస్ గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో 63ఎకరాల ప్రభుత్వ భూమి నిర్ధారణ అన్యాక్రాంతం కాకుండా సిమెంట్ తో హద్దు రాళ్లు

**తలకొండపల్లి జూలై 22, ప్రభాతవార్త:**తలకొండపల్లి మండలంలో 63.19 ఎకరాల ప్రభుత్వ భూమిని నిర్ధారణ చేసి వాటి హద్దులను గుర్తించి సిమెంటు హద్దు రాళ్ల నాటించినట్లు తలకొండపల్లి మండల ఇన్చార్జి తహసిల్దార్ సంతోష్ తెలిపారు. తలకొండపల్లి మండల పరిధిలోని ఖానాపూర్ రెవెన్యూ గ్రామంలో మొత్తం 63.19 ఎకరాల ప్రభుత్వ అసైన్మెంట్ ల్యాండ్ ఉందని ఇది కబ్జా గురికాకుండా హద్దురాలను గుర్తించినట్లు ఆయన తెలిపారు. సర్వేనెంబర్ 252 లో1.38, 256 లో 402.22 ఎకరాలు, 253లో 18.38 ఎకరాలు మొత్తం 63.19 ఎకరాల భూమిని సర్వేలతో సర్వే చేయించి హద్దురాల దగ్గర సిమెంట్ రాళ్ల పాతినామని ఈ ప్రభుత్వ భూమిని ఎవరైనా కబ్జాకు గురి చేస్తే వారిపై కఠిన చర్యలు తీసుకోనున్నట్లు ఆయన తెలిపారు . ఇందులో ఇప్పటికే 25 ఎకరాల్లో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలకు కేటాయించామని, మిగిలిన ప్రభుత్వ భూమిలో ప్రజా అవసరాల నిమిత్తం వాడుకునేందుకు ప్రభుత్వ భూమిని కాపాడేందుకు సిమెంట్ రాళ్ల నాటించామని, ఎవరు అయినా అతిక్రమించినచో వారిపై ప్రభుత్వపరంగా చర్యలు తీసుకోనున్నట్లు ఇంచార్జ్ తాసిల్దార్ సంతోష్ తెలిపారు.

## ఘనంగా కట్టమైసమ్మ బోనాలు..

**షాబాద్, జూలై 22, ప్రభాతవార్త:** మండల కేంద్రంలో కట్టమైసమ్మ బోనాల ఉత్సవాలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు బోనాలను అలంకరించుకొని గ్రామ పురవీధుల గుండా ఊరేగింపుగా బయలుదేరారు. డప్పు దరువులు శివసత్తున పూనకాలు తొట్టెల ఊరేగింపుతో అమ్మవారి ఆలయానికి చేరుకొని నైవేద్యం సమర్పించి మొక్కలు చెల్లించుకున్నారు. ప్రజలను చల్లగా చూడు మైసమ్మ తల్లి అంటూ వేడుకున్నారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం..ఎఇ.

**శామీర్‌పేట, జూలై 22, ప్రభాతవార్త:**శామీర్‌పేట, బొమ్మరాసిపేట్ గ్రామాల్లో ఉన్న 33/11కెవి విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోని గ్రామాల్లో విద్యుత్ లైన్ల కింద ఉన్న చెట్ల కొమ్మల తొలగింపు సందర్భంగా బుధవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని శామీర్‌పేట విద్యుత్ సెక్షన్ ఎఇ రాఘవేందర్ పేర్కొన్నారు. బుధవారం ఉదయం 10గంటల నుంచి సాయంత్రం 5వరకు విద్యుత్ సరఫరాకు శామీర్‌పేట, బొమ్మరాసిపేట్ గ్రామాల్లో ఉన్న విద్యుత్ సబ్‌స్టేషన్ల పరిధిలోని వారికి అంతరాయం ఏర్పడుతుందని వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు. శామీర్‌పేట నల్సార్ ఫీడర్‌లో ఉన్న సెలబ్రిటీ ఏరియా, పెద్దమ్మ కాలనీ, హైవేరోడ్డు ప్రాంతం, కట్టమైసమ్మ ఏరియా, తహసీల్దార్, ఎంపిడిఓ మండల కార్యాలయాలకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కల్గుతుందని అన్నారు. అదే విధంగా బొమ్మరాసిపేట్ పరిధిలో ఉన్న బాబగూడ, బొమ్మరాసిపేట్ గ్రామాలతో పాటు క్రషర్ మిషన్స్ ప్రాంతాల్లోనూ విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని వినియోగదారులు గమనించి సహకరించాలని ఏఇ రాఘవేందర్ కోరారు.

## అంబేద్కర్ ఓవర్సీస్ విద్యా నిధి పథకానికి
### ఎస్సీ విద్యార్థులు ధరఖాస్తులు చేసుకోవాలి

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జూలై 22, ప్రభాతవార్త**తెలంగాణ ప్రభుత్వం అంబేద్కర్ ఓవర్సీస్ విద్యా నిధి పథకానికి సంబంధించిన సీట్లను 210నుంచి 500వరకు పెంచినందున మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లాకు చెందినషెడ్యూల్డ్(ఎస్సీ)కులాలకు చెందిన అర్హులైన విద్యార్థినీ, విద్యార్థులు వాటి కోసం ధరఖాస్తులు చేసుకోవాలని మేడ్చల్ జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి జి.వినోద్‌కుమార్ సూచించారు. ఈ ధరఖాస్తులు ఇ-పాస్ వెబ్‌సైట్‌లో చేసుకోవాల్సి ఉంటుందని ఆగస్టు 31వ తేదీ వరకు చేసుకోవాలని ఆయన సూచించారు. జిల్లా కలెక్టరేట్‌లోని సంబంధిత అధికారులను మరిన్ని వివరాలకుసంబంధించి సంప్రదించవచ్చు అన్నారు. మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లాకు చెందిన ఎస్సీ విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

## పరిగి ఎమ్మెల్యేని కలిసిన నూతన ఎస్ఐ మోహన్ కృష్ణ

**పరిగి జూలై 22 ప్రభాతవార్త :**పరిగినూతనంగానియమితులైన సబ్‌ఇన్‌స్పెక్టర్ మోహన్‌కృష్ణ మంగళవారం పరిగి ఎమ్మెల్యే, డి.సి.సి అధ్యక్షులు,డాక్టర్ టి.రామ్మోహన్‌రెడ్డినిపరిగిలోని ఎమ్మెల్యే నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు.. ఈ సందర్భంగా పట్టణంలో శాంతి భద్రతలు, ట్రాఫిక్ నియంత్రణ, ప్రజలతో సత్సంబంధాలు కొనసాగించడం వంటి అంశాలపై చర్చించారు..ఎస్సైకి ఎమ్మెల్యే టి.ఆర్.ఆర్. శుభాకాంక్షలు తెలిపారు.. సి.ఐ శ్రీనివాస్ రెడ్డి తో పాటు కలిశారు

# జిల్లాలో మలేరియా, డెంగ్యూ కేసులపై జాగ్రత్తలు పాటించాలి

## కలెక్టర్ ప్రతీక్‌జైన్



సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్

**వికారాబాద్, జూలై 22, ప్రభాతవార్త :** జిల్లాలోమలేరియా, డెంగ్యూ కేసులు రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. మంగళవారం తన ఛాంబర్‌లో వ్యవసాయ, ఆరోగ్యం, ఇందిరమ్మ ఇండ్లు, శాని టేషన్, వివిధ అంశాలపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, వసతి గృహాలలో, గురుకులాల్లో ఎలాంటి లోటుపాట్లు లేకుండా త్రాగునీటి వసతి. నాణ్యమైన సరుకుల ు ఉండే విధంగా చూడడంతో పాటు పాఠశాలలు, కళాశాలల్లో పరిశుభ్రత పాటించాలని, మె నూ ప్రకారం భోజనం అందించాలని అధికారుల ను ఆదేశించారు. వసతి గృహాలలో మౌలిక సదుపాయాలు, గురుకుల పాఠశాలల సమస్యలు, ఇందిరమ్మ ఇండ్ల పురోగతి పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. మండల స్థాయిలో ప్రత్యేక అధికారులు తప్పనిసరిగా క్షేత్ర స్థాయిలో పర్యటించి వసతి గృహాలు, గురుకుల విద్యాలయాలలో మౌలిక వసతులు, సరైన త్రాగునీటి వసతిని, నాణ్యమైన సరుకులు అందుతున్నాయో లేదో తెలుసుకుని, ఆయా సమస్యల ు పరిష్కరించాలని ఆదేశించారు. మె నూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందించే విధంగా ప్రత్యేక చొరవ చూపాలని, విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం ఉన్నా అధికారులే బాధ్యత వహించాలని ఆయన అన్నారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ హెచ్చరించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల ు వేగవంతం చేసే విధంగా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమీషనర్ లకు ఆదేశించారు. ఇండ్ల నిర్మాణ ప నుల ు పురోగతిలో తీసుకురావాలన్నారు.

జిల్లాలో ఉండే ఫర్టిలైజర్ షాపుల వివరాలు సంబంధిత అధికారిని వివరాలు అడిగి తెలుసుకున్నారు.ప్రతి ఫర్టిలైజర్ షాపు నందు డిస్ప్లే బోర్డ్స్ ఏర్పాటు చేయాలనీ, అన్ని షాపులలో యూరియా అందుబాటులో ఉందని, రైతులకు దొడ్డు యూరియా వాడే విధంగా రైతులకు అవగాహన కలిపించే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.పారిశుధ్యం పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని అధికారులకు సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్, డిపిఓ జయసుధ, వైద్య ఆరోగ్య శాఖ అధికారి లలిత దేవి, వ్యవసాయశాఖ అధికారి రాజారత్నం, మున్సిపల్ కమీషనర్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం పిఆర్‌టియుతోనే సాధ్యం

**పెద్దేముల్,జూలై22, ప్రభాతవార్త:** ఉపాధ్యా యుల సమస్యల పరిష్కారం పిఆర్‌టియుతోనే సాధ్యమని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు కడియాల చంద్రశేఖర్ అన్నారు.మంగళవారం పెద్దేముల్ మండలం మారేపల్లి, మంబాపూర్, జనగాం, పెద్దేముల్, గాజీపూర్, ఇందూరు జిల్లాపరిషత్‌పాఠశాలలో మండల పిఆర్‌టియు శాఖ అధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఇట్టి కార్యక్ర మానికి ముఖ్య అతిథిగా హాజరైన పిఆర్‌టియు జిల్లాఅధ్యక్షుడుకడియాల చంద్రశేఖర్ మాట్లాడుతూ అంకితభావం కలిగిన ప్రాథమిక సభ్యులే పిఆర్‌టియును బలోపేతం చేసి ముందుకునడిపిస్తారని అన్నారు. ఉపాధ్యాయు లు సంఘ నిర్మాణంలో చురుకుగా పాల్గొని అండగా ఉన్నప్పుడే వారికి పిఆర్‌టియు కూడా అండగా ఉంటుందనిఅన్నారు.మండలపిఆర్‌టియుఅధ్యక్ష,కా ర్యాదర్శులుపి. నవీన్‌కుమార్ వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ మండలంలోని ఉపాధ్యాయులకు సేవలందించడంలోను, సమస్యల పరిష్కారం లోను అహర్నిషలు పిఆర్‌టియు కృషిచేసిందని గుర్తు చేశారు.రాష్ట్రభాధ్యులు ద్వారకనరేందం రెడ్డి, గోపాల్, ఆనంద్‌కుమార్,గోబ్ర్యానాయక్, విజయలక్ష్మి,జిల్లాభాధ్యులుఅశోక్,రమేష్, మండల భాధ్యులుబందెవ్వ, శివకుమార్, గోపి క్రి ష్ణ లు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ నిర్మాణంలో నాణ్యతకు తిలోదకాలు

**కొడంగల్ రూరల్ జూలై 22 (ప్రభాతవార్త):** అంగన్‌వాడీలకు సొంత భవనాలు ఉండాలనే ఉద్దేశంతో ప్రభుత్వం మండలానికి రెండు అంగన్‌వాడీ కేంద్రాలను మంజూర్ చేసింది. అయితే కొడంగల్ పట్టణంలోని ఎస్టీ హాస్టల్ ముందు రూ.20లక్షలతో నిర్మిస్తున్న భవన నిర్మాణ పనుల్లో సదరు కాంట్రాక్టర్ నాణ్యతకు తిలోదకాలు ఇస్తూ నాసిరకంగా చేపడుతున్నాడనే ఆరోపణలు వెలువడుతున్నాయి.ఇష్టానుసారంగాపనులుచేపడుతున్నా అధికారులు పర్యవేక్షణ కరువైందని పలువురు ఆరోపిస్తున్నారు. భవన నిర్మాణంలో స్లాబ్ వరకుచేపట్టిన పనుల్లో క్యూరింగ్ చేయకుండా వదిలేశాడనే ఆరోపణలున్నాయి. పనుల్లో నాణ్యత పాటించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు. ఈ విషయంపై పీఆర్ ఏఈ రవికిరణ్‌రెడ్డిని వివరణ కోరగా పనుల్లో నాణ్యత లోపం ఉంటే చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## మృతుని సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే

**కసిరెడ్డితలకొండపల్లి జూలై 22 ,ప్రభాతవార్త:**తలకొండపల్లి మండల పరిధిలోని గట్టు ఇప్పలపల్లి గ్రామానికి చెందిన ఏదుల అశోక్ అనే యువకుడు యువకుడు రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో కల్వకుర్తి ఎమ్మెల్యే కాశిరెడ్డి నారాయణరెడ్డి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి 5000 రూపాయల ఆర్థిక సహకారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రతినిత్యం రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నందున ప్రతి ఒక్కరు రోడ్డు ప్రమాణాలు పాటించి వాహనాలు నడపాలని సూచించారు. పొల్యూషన్ కంట్రోల్ బోర్డు కంట్రోల్ సభ్యులు బాలాజీ సింగ్ మాజీ వైస్ ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు డేవిడ్ రేణు రెడ్డి యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శివకుమార్ గౌడ్ రాజశేఖర్ నరేందర్ గౌడ్ హరికృష్ణ రెడ్డి, శంకర్, మల్లయ్య, మచ్చేందర్ రాహుల్ పరమేష్ హరి కిషన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.పలువురు పరామర్శ....తలకొండపల్లి మండలంలోని గట్టు ఇప్పలపల్లి గ్రామానికి చెందిన పేదల అశోక్ ప్రమాదవశాత్తు మృతి చెందడంతో మంగళవారం బాధిత కుటుంబ సభ్యులను స్థానిక నాయకులు పరామర్శించారు. టిఆర్ఎస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్ రెడ్డి, మాజీ సర్పంచ్ జయమ్మ వెంకటయ్య పరామర్శించి వ్యక్తిగతంగా 2500 రూపాయల ఆర్థిక సహకారం అందజేశారు. మాజీ సర్పంచ్ జోతయ్య, జంగయ్య పురుషోత్తం, శరత్ చంద్ర, జంగయ్య, నరసింహ,పాల్గొన్నారు.

## తెలంగాణ నీటి హక్కులను కాల రాస్తున్న రేవంత్ సర్కార్..
### బిసిఆకమీషన్ మాజీ సభ్యులు శుభప్రద్‌పటేల్

**వికారాబాద్, జూలై 22, ప్రభాతవార్త :** తెలంగాణ నీటి హక్కుల ను రేవంత్‌రెడినడ సర్కార్ కాల రాస్తుందని, బనకచర్లపై ఏర్పాటు చేసిన కమిటీని రద్దు చేసి, పాలమూరు-రంగారెడ్డి ప నుల ు చేపట్టి వెంటనే పూర్తి చేయాలని బీసీ కమిషన్ మాజీ సభ్యులు శుభప్రద్ పటేల్ డిమాండ్ చేశారు.మంగళవారం జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్‌పార్టీ కార్యాలయంలో బిఆర్ఎస్వి నియోజకవర్గ ఇంచార్జులు, ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,సీఎం రేవంత్ రెడ్డి పోలవరం ప్రాజెక్టు నుంచి 200 టీఎంసీల గోదావరి జలాల ను రాయలసీమకు తరలించడం కోసం ఏపీ నిర్మించ తలపెట్టిన అక్రమ ప్రాజెక్టు పోలవరం బనకచర్ల లింకు ప్రాజెక్టుకు లోపాయికారి ఒప్పందాలు జరుపుతున్నారని ఆరోపించారు. ఏపీ సీఎం చంద్రబాబు ఇవేవీ లెక్కచేయకుండా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పునర్విభజన చట్టాన్ని తుంగలో తొక్కుతూ బనకచర్ల ప్రాజెక్టు నిర్మాణానికి సన్నాహాలు చేస్తున్నాడని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రాజెక్టు ను అడ్డుకోవలసిన బిజెపి అడ్డుకోకపోగా, పూర్తి సహకారం అందిస్తుందని ఆరోపించారు.ప్రాజెక్టుకుకావలసిననిధులు సైతం సమకూరు స్తుందని ఉద్ఘాటించారు. తెలంగాణ నీటి హక్కులు కాపాడాల్సిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చంద్రబాబు,బిజెపికిలొంగిపోయి లోపాయి కారీగా సహకరిస్తున్నాడని ఆరోపించారు. ప్రతిపక్షంగా ఉన్న బిఆర్ఎస్ జరగబోయే ప్రమాదాన్ని ముందే పసిగట్టిబనకచర్లకు వ్యతిరేకంగా సమర శంఖం పూరించిందని వ్యాఖ్యానించారు. బిఆర్ఎస్ పార్టీ ఒత్తిడి చేస్తే సీఎం రేవంత్ ప్రాజెక్టు ను వ్యతిరేకిస్తున్నట్లు తూతూ మంత్రంగా కేంద్రానికి లేఖలు రాసే డ్రామాలు మొదలుపెట్టారని విమర్శించారు. గోదావరిలో తెలంగాణ వాటా ను కాపాడుకుందాం.. అనే నినాదంతో ముందుకెళ్దామని పిలుపునిచ్చారు.

గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో 85 శాతం పూర్తి అయిన పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు ప నుల ు నిలిపివేయడం వలన వికారాబాద్ జిల్లాలో3లక్షలఎకరాలకునీళ్లు రావలసిన ప నులు నిలిచిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. వికారాబాద్ జిల్లా నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి వికారాబాద్ జిల్లా రైతుల పొలాలకు నీళ్లు అందించకుండా రైతుల ఉసురు పోసుకుంటున్నాడని విమర్శించారు. తక్షణమే పాలమూరు రంగారెడ్డి ప నుల ు ప్రారంభించాలని, లేనిపక్షంలో రైతులతో కలిసి ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో జిల్లా కోఆర్డినేటర్ కోట్ల మహిపాల్, వికారాబాద్ ఇంచార్జ్ మంచన్‌పల్లి సురేష్, చేవెళ్ల ఇంచార్జి గణపురం శాంతి కుమార్, కొడంగల్ ఇంచార్జి ఎరన్ పల్లి శ్రీనివాస్,తాండూర్ ఇంచార్జ్ భా ను, పరిగి ఇంచార్జ్ రవికుమార్, నాయకులు బాలరాజ్ నాయక్, రవిశంకర్, సిద్దిక్వి, మహేష్, సుభాష్, కృష్ణ, సంతోష్, వరుణ్ తదితరులు పాల్గొనారు

## అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడేవారిపై కఠినచర్యలు
### వికారాబాద్ జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి




**పూడూరు, జూలై22, ప్రభాతవార్త:**అసాంఘీక కార్యక్రమాలకు పాల్పడేవారిపై కఠినచర్యలు ఉంటాయని వికారాబాద్ జిల్లా ఎస్పీ కె. నారాయణరెడ్డి హెచ్చరించారు.మంగళవారం పూడూరు మండలం పరిధిలోని చెన్‌గోముల్ పోలీస్‌స్టేషన్‌ను ఆకస్మాత్తుగా సందర్శించి పరిసరాల పరిశుభ్రతను గురించి అడిగి తెలుసుకొన్న అనంతరం రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఎక్కడైనా డ్రగ్స్,గంజాయి వంటి ఆనవాళ్లు ఉన్నట్లు తమదృష్టికి వచ్చినా,నిషేదిత మత్తు పదార్థాలు ఉన్న వ్యక్తులపై తమ సిబ్బంది దాడిచేసిచట్టపరమైనచర్యలు తీసుకుంటామని వివరించారు.గతంలోకన్నా ఈ సంవత్సరం క్రైంరేట్‌తోపాటు రోడ్డు ప్రమాదాలు తగ్గాయని తెలిపారు. భూతగాదాలు లేకుండా చూసుకోవాలన్నారు.పోలీస్‌స్టేషన్‌కు వచ్చే ప్రజలతో స్నేహపూర్వకంగా వ్యవహరించి వారి సమస్యల పరిష్కారానికి కృషిచేయాలని సూచించారు.ప్రతిఒక్కరు తమ విధులను సక్రమంగా నిర్వర్తించాలని,లేని పక్షంలో శాఖపరమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.పోలీసు సిబ్బందికి ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో పరిగి డిఎస్పీ శ్రీనివాస్,సిఐ శ్రీనివాస్‌రెడ్డి,ఎస్ఐ భరత్‌కుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పేదింటి ఆడబిడ్డల పెళ్లిలకి పెద్దన్న సిఎం



**బొంరాస్‌పేట్, జూలై 22, ప్రభాతవార్త:** పేదింటి ఆడబిడ్డల పెళ్ళిలకి పెద్దన్నల సీఎం రేవంత్ రెడ్డి వారికి అండగా నిలబడుతూ ఆదుకుంటున్నాడని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గండీడ్ నర్సింలు గౌడ్ అన్నారు.మంగళవారం మండల తహశీల్దార్ సమావేశ కార్యాలయంలో మండల తహశీల్దార్ పద్మావతి, మండలాభివృద్ధి అధికారి వెంకన్న గౌడ్ లతో కలసి అరుహులైన 21 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మీ షాదిముబారక్ చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదింట్లో ఆడపిల్ల పుట్టగానే ఆడపిల్ల పుట్టిందని పెదవి విరిచి భాధ్యతను భారంగా భావించే పేదింటి కుటుంబ ఆడ బిడ్డలకు పెద్దన్న ల అండగా ఉండాలనే గొప్ప మనసుతో కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ పథకాలు సీఎం రేవంత్ రెడ్డి ప్రవేశ పెట్టాడని ఆయన అన్నాడు.పథకాల ద్వారా ఆడబిడ్డల పెళ్ళిలకు ఒక లక్ష నూట పదహారు రూపాయలు పెళ్ళైన వెంటనే అందించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ పంపిణీ కార్యక్రమం లో కాంగ్రెస్ ముఖ్య నాయకులు రాజేష్ రెడ్డి,రామచంద్రా రెడ్డి, వెంకట్ రాములు గౌడ్ , బలిజ మల్లేష్, నరసింహ నాయుడు ఉన్నారు.

### రిపోర్టర్ ఖాజాపాషను పరామర్శించిన జర్నలిస్టులు

**షాద్‌నగర్, ప్రభాతవార్త, జూలై22 :** షాద్‌నగర్ జీ టీవీ రిపోర్టర్ ఖాజాపాష (లడ్డు)ను మంగళవారం స్థానిక జర్నలిస్టులు కేపీ, కస్తూరి రంగనాథ్, రాఘవేందర్ గౌడ్, బాలు ఎస్పీ, రాకేష్, దిశ ఆర్కే, కృష్ణ, జగన్, భైరమోని మహేష్, రవి తదితరులు పరామర్శించారు. లింగారెడ్డిగూడ వద్ద లడ్డుకు జరిగిన ప్రమాద ఘటనపై వివరాలు తెలుసుకున్నారు. జాతీయ రహదారిపై జరుగుతునన ఘటనలు వాటికి సంబంధించిన కారణాలు, ప్రమాద సూచికలు తదితర అంశాలను ట్రాఫిక్ శాఖతో మీడియా మాట్లాడే విధంగా ప్రయత్నం చేయాలని సూచించారు. అదేవిధంగా స్థానిక మైనార్టీ నాయకులు జమృద్ ఖాన్ ఖాజాపాషను పరామర్శించారు.

## తాగునీరు కలుషితం కాకుండా చర్యలు తీసుకోవాలి

**కొడంగల్ రూరల్, జూన్ 22 (ప్రభాతవార్త):** కొడంగల్ మండలంలోని ఉడిమేశ్వరం బస్‌స్టాప్ దగ్గర తాగునీరు కలుషితం అవుతుందని గ్రామస్తులు అన్నారు. సోమవారం రాత్రి కురిసిన భారీ వర్షానికి బస్‌స్టాప్ దగ్గర ఉన్న తాగునీటి బోరు ఉందని, అందులో వరద నీరు చేరుతుందని వాపోయారు. దీంతో తాగునీరు కలుషితం అవుతుందని సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ విషయంపై పలుమార్లు అధికారులకు తెలిపినా పట్టించుకోవడం లేదన్నారు. సమస్య పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.

## కుంటలో మునిగి ఒకరు మృతి

**కడ్తాల్, జూలై17, ప్రభాత వార్త :** చేపలు పట్టేందుకు వెళ్లిన వ్యక్తి కుంటలో మునిగి మృతిచదిన సంఘటన కడ్తాల్ పోలీస్‌స్టేషన్‌పరిధిలో చోటుచేసుకుంది.. దీనికి సంబంధి .ంచి కడ్తాల్ ఎస్సై వరప్రసాద్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి .కందుకూరు మండలం వుట్లపల్లి గ్రామానికి చెందిన దొంతుల అంజయ్య (45) మేస్త్రి పని చేసుకుంటూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. రోజు మాదిరిగానే గ్రామానికి చెందిన అంజయ్య, శ్రీను, కృష్ణయ, కలిసి కడ్తాల్ శివారులో ఉన్న ముచ్చర్ల గేట్ సమీపంలో కానుగులకుంట దగ్గరికి వెళ్లి చేపలు పట్టడానికి వెళ్లారు. అక్కడ చేపలు పట్టే క్రమంలో సాయంత్రం కుంటలో అంజయ్య ప్రమాదవశాత్తు పడిపోయాడు బయటికి రాలేక మృతి చెందాడు. ఎస్ఐ వరప్రసాద్ ఆధ్వర్యంలో మహేశ్వరం ఫైర్ సిబ్బంది గజ ఈత గాళ్లతో కుంటలో గాలించి అంజయ్య మృతదేహాన్ని బయటికి తీశారు. మృతుని అల్లుడు కుంటోల్ల కుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఇన్స్పెక్టర్ గంగాధర్ తెలిపినారు



## ఎన్‌హెచ్‌ఆర్ఎస్‌జె కమిషన్‌జిల్లా చైర్మన్‌గా సాయికుమార్



**ఘట్‌కేసర్, జూలై 22,ప్రభాతవార్త:** జాతీయ మానవ హక్కులు, సామాజిక న్యాయం సంఘం మేడ్చల్ జిల్లా చైర్మన్‌గా సగ్గు సాయికుమార్ నియమితులయ్యారు. ఘట్‌కేసర్ పట్టణంలోని సగ్గు టవర్స్‌లోని రాష్ట్ర కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యాలయంలో సాయికుమార్‌ను నియమిస్తూ జాతీయ, రాష్ట్ర నాయకులు ఉత్తర్వులు జారీ చేశారు. నేషనల్ హ్యూమన్‌రైట్స్ అండ్ సోషల్ జస్టిస్ కమిషన్ జాతీయ ఉపాధ్యక్షులు డాక్టర్ సుక్కా డానియల్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సగ్గు వేణుమాధవ్, రాష్ట్ర అధ్యక్షులు సర్వేంధర్‌లు ముఖ్యఅతిథులుగా హాజరై సాయికుమార్‌కు నియామకపత్రం అందజేశారు. ఈసందర్భంగా వారు సాయికుమార్‌ను శాలువా, పూలదండలతో సన్మానించి గుర్తింపు కార్డును ఇచ్చారు. జిల్లా ప్రధానకార్యదర్శిగా మసాద్, సంయుక్త కార్యదర్శిగా నరేశ్, మండల కార్యదర్శిగా నర్సింగ్‌లను నియమించగా వారికి చైర్మన్ కాసాల నాగరాజు, సౌత్‌జోన్ చైర్మన్ యాదవరెడ్డి, మహిళా విభాగం రాష్ట్ర చైర్‌పర్సన్ ఎన్.ప్రవీణ, రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి-అధికార ప్రతినిధి కొమ్ము వెంకన్నబాబుల ఆధ్వర్యంలో నియామక పత్రాలు, ఐడి కార్డులను అందజేశారు. ఈసందర్భంగా సాయికుమార్ మాట్లాడుతూ తనకు జిల్లా బాధ్యతలుఅప్పగించినందుకువారికికృతజ్ఞతలుతెలియజేశారు. ° మహిళా కాంగ్రెస్ ప్రధానకార్యదర్శిసగ్గు అనిత, సంఘ కార్యకర్తలు సగ్గు పరమేశ్వరీ, రాష్ట్రవైఎస్ చైర్మన్ అశోక్‌కుమార్, ప్రధానకార్యదర్శి జితేందర్‌సింగ్ రాణా, కంటోన్‌మెంట్‌కు చెందిన సీనియర్ న్యాయవాది ఏబెల్ పాల్గొన్నారు.

## లగచర్లలో ఘనంగా పోచమ్మకు బోనాలు

**దుద్యాల్, జూలై 22, ప్రభాతవార్త:** మండల పరిధిలోని లగచర్లలో ఆషాడ మాసం చివరి రోజైన మంగళవారం గ్రామ దేవత అయిన పోచమ్మకు మహిళలు సాంప్రదాయ వస్త్రాధారణలో ముస్తాబై అమ్మవారికి బోనాలు సమర్పించారు.బోనం అంటే భోజనం., అని ఆషాడ మాసంలో అమ్మవారు తన పుట్టింటికి వచ్చేటప్పుడు జాతర నిర్వహిస్తారని ఆనవాయితీ. గ్రామదేవతలకు భోజనం సమర్పించే సాంప్రదాయాన్ని బోనంగా పిలుస్తారు. బెల్లంతో చేసిన అన్నాన్ని కుండలో ఉంచి సున్నం, పసుపు, కుంకుమ, వేప కొమ్మలతో అలంకరించి ఆటపాటలతో డప్పుల చప్పుల్లతో గ్రామ వీధుల గుండా బయలుదేరి అమ్మవారి చెంతకు చేరుకొని మొక్కులు సమర్పించారు.మహిళలు, యువతులు సాంప్రదాయం ఉట్టిపడేలా బోనాల పండుగ జరుపుకున్నారు. సకాలంలో వర్షాలు కురవాలని, ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని కోరుతూ అమ్మవారికి తమ మొక్కుల ు తీర్చుకున్నారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, మహిళలు, యువతులు, చిన్నారులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## విద్యార్థులు సేవాభావం, క్రమశిక్షణ కలిగి ఉండాలి



**ఘట్‌కేసర్, జూలై 22, ప్రభాతవార్త:** విద్యార్థులు పాఠశాల స్థాయి నుంచే క్రమశిక్షణ,దేశభక్తినిఅలవరచుకోవాలనిప్రధానోపాధ్యాయురాలు కె.రూపా రెడ్డిఅన్నారు.పోచారంమున్సిపల్‌చౌదరిగూడ విజయపురి కాలనీలోని రోటర్‌డ్యామ్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో మంగళవారం స్కౌట్స్ అండ్ గైడ్స్ ఇన్‌స్టాలేషన్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. పాఠశాల నుంచి ఎంపిక చేసిన నూతన సభ్యులను స్కౌట్స్ అండ్ గైడ్స్‌లో చేర్చుకొని పలు సూచనలుచేశారు. ఈసందర్భంగా ప్రధానోపాధ్యాయులు రూపారెడ్డి స్కౌట్స్ అండ్ గైడ్స్ కొత్త సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించి వారికి బ్యాడ్జులు స్కార్ఫ్‌లను అలంకరించారు. ఈసందర్భంగా పాఠశాల సమన్వయకర్తలు, ఉపాధ్యాయ బృందం పిల్లలను ప్రోత్సహించారు. చిన్నతనం నఉండే సేవా దృక్పథంతో పాటు నాయకత్వ లక్షణాలను పుణికి పుచ్చుకోవడానికి ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడంలో తమ పాఠశాల ఎప్పుడూ ముందుంటుందని పాఠశాల యాజమాన్యం తెలియజేసింది.

# అర్హులందరికి ప్రభుత్వ పథకాలు అందేలా అధికారులు కృషి చేయాలి



వీడియో కాన్ఫరెన్సు ద్వారా సమీక్షిస్తున్న మంత్రులు

**కలెక్టర్ ప్రతీక్‌జైన్**

**వికారాబాద్, జూలై22, ప్రభాతవార్త :** ప్రభుత్వం చేపడుతున్న ప్రాధాన్యత పథకాల ు అర్హులైన ప్రతి పేదవాడికి అందేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. మంగళవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయం నుండి రాష్ట్ర రెవె న్యూ, గృహ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రోడ్డు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఎస్సీ,ఎస్టీ, మైనార్టీ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖలు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణ రావు, ఉన్నతాధికారులతో కలిసి జిల్లా కలెక్టర్లు, సంబంధిత శాఖల అధికారులతో వివిధ అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా భూభారతి చట్టం ద్వారా భూ సమస్యల పరిష్కారం, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల పురోగతి, గురుకుల పాఠశాలలు, వసతి గృహాల్లోని సౌకర్యాలతో పాటు అధికారుల పర్యవేక్షణ, వన మహోత్సవం, ప్రభుత్వ ఆసుపత్రుల్లో 15వ ఆర్థిక నిధులతో చేపడుతున్న ప నులు, సీఎంఆర్ డెలివరీ లతో పాటు ఐటిఐ, ఏటిసి కేంద్రాల్లో ప్రవేశాలు తదితర అంశాలపై మంత్రులు అధికారులకు పలు సూచనలు,సలహాలు అందించారు. అనంతరం జిల్లా కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ, ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూ భారతి చట్టం కింద భూ సమస్యలు,ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల పురోగతి దిశగా అధికారులు పనిచేయాలన్నారు.వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని గురుకుల పాఠశాలలు, వసతి గృహాల్లో పారిశుద్ధ్యం ప నుల ు ఎప్పటికప్పుడు చేపట్టాలని కలెక్టర్ అధికారుల ను ఆదేశించారు.

వంట గదుల ు ఎప్పటికప్పుడు శుభ్రం చేస్తూ, వంటలు చేసే క్రమంలో స్టెయిన్ లెస్ పాత్రల ు వినియోగించాలని సంబంధిత అధికారులకు సూచించారు. గురుకులాలు, వసతి గృహాల్లో అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూనే మటన్, చికెన్ వడ్డించే రోజుల్లో ప్రత్యేక అధికారులు ఖచ్చితంగా సందర్శించాలని కలెక్టర్ తెలిపారు. పాఠశాలలు, వసతి గృహాల్లోని విద్యార్థిని, విద్యార్థులకు ప్రత్యేకంగా వైద్య పరీక్షలు నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు.ప్రభుత్వ ఆసుపత్రుల్లో 15వ ఆర్థిక నిధులతో వైద్య సదుపాయాలు ఇతర సౌకర్యాలు కల్పించాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో వృత్తిపరమైన కోర్సుల్లో శిక్షణకై ఐటిఐ, ఏటిసి లలో అత్యధిక ప్రవేశాలకై చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. జిల్లాలో వన మహోత్సవంలో భాగంగా ఈత, తాటి చెట్ల మొక్కలు నాటేందుకు అ నువైన స్థలాల ు గుర్తించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా అదనపు కలెక్టర్లు లింగ్యా నాయక్, ఎం.సుధీర్, సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ హర్ష్ చౌదరి లతో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## పాఠశాలలో అమ్మకు వందనం కార్యక్రమం



ప్రభుత్వ పాఠశాలలో అమ్మకు వందనం కార్యక్రమం దృశ్యం

**కొడంగల్, జూలై22 ప్రభాతవార్త:** మండల పరిధిలోని హుస్సేన్‌పూర్ ఎంపీపీఎస్ ప్రభుత్వ పాఠశాలలో మంగళవారం అమ్మకు వందనం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలోభాగంగాపాఠశాలప్రధానోపాధ్యాయులు ఇల్లూరి క్రాంతి కుమార్, ఉపాధ్యాయురాలు సంధ్య తల్లిదండ్రులగొప్పతనంపై అవగాహన కల్పించారు. తల్లిదండ్రులునేర్పినమంచి ప్రవర్తన, వ్యక్తిత్వానికి పునాది, ఎద్దలు, గురువులపట్లగౌరవం. అమ్మకుతోడుగా ఉంటా అంటూ విద్యార్థులచే ప్రతిజ్ఞచేయించారు. అనంతరం విద్యార్థులచే తల్లులకు పాదాభివందనాలు చేయించారు.

## ఘనంగా బోనాల ఊరేగింపు



**నవాబుపేట, జూలై22, ప్రభాతవార్త:** మండలంలో గ్రామదేవతల ఉత్సవాలు జోరుగా కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో మంగళవారం మండల పరిధిలోని పులుమామిడిలో గ్రామదేవత పోచమ్మకు గ్రామస్తులు బోనాలు సమర్పించారు. మహిళలు భక్తి శ్రద్ధతలతో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇంటింటికి బోనాలను సిద్ధం చేసి డప్పులతో వాటినంటిని ఒకొక్కటిగా పోగుచేస్తూ సాముహికంగా పోతరాజులు బోనాలకు ముందు నృత్యం చేస్తుండగా ఉత్సహంగా బోనాల ఊరేగింపు కున్నుల పండగా సాగింది. వయోభేదంలేకుండా ప్రతిఒక్కరు గ్రామదేవతల ఆలయాలను చేరుకుని నైవేద్యం సమర్పించి అమ్మవారి కటాక్షంకోసం వేడుకున్నారు. సంవృద్ధిగా పంటలు పండాలని, గ్రామాన్ని ఏలాంటి చేడు ఆవహించవద్దని పిల్లాపాపలు ఆరోగ్యంగా ఉండాలని కోరుకున్నారు.

## ఇబ్బందులు పడుతున్నవినియోగదారులు

**జిల్లేడుచౌదరిగూడెం, జూలై, 22, ప్రభాతవార్త:** ప్రతిరోజువిద్యుత్ అంతరాయం ఏర్పడడం వల్లన వినియోగదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. జిల్లెడు చౌదరిగూడ మండలంలోని వీరన్నపేట సబ్‌స్టేషన్ పరిధిలో గల పెద్ద ఎల్కిచర్ల, గాలిగూడ, ధర్మ్యాతాండ గ్రామ పంచాయితీలకు సరఫర అవుతున్న విద్యుత్‌లో తీవ్ర అంతరాయం ఏర్పాడుతుందని ప్రజలు అంటున్నారు. ఉదయం సమయంతో కాకుండ రాత్రి సమయాల్లో సైతం గంటల తరబడి విద్యుత్ అంతరాయం ఏర్పాడుతుందని వాపోతున్నారు. రాత్రి సమయంలో విద్యుత్ లేకపోవడం వల్లన దోమల బెడదతో నిద్రలేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నట్లు పెర్కొన్నారు. గత నాలుగు రోజులుగా గ్రామాల్లో విద్యుత్ సమస్య నెలకన్నప్పటికి అధికారులు నామమాత్రపు చర్యలు చేపట్టినట్లు తెలుస్తుంది. ఈ విషయమై విద్యుత్ అధికారులను వివరణ కోరగ విద్యుత్ వైర్లు సరిచేసేందుకు అధికారులు, సిబ్బంది శ్రమిస్తున్నారని పెర్కొన్నారు. ఇప్పటికైన సంబధిత ఉన్నతాధికారులు స్పందించి విద్యుత్ సమస్య పరిష్కారించాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

## ఘనంగా బోనాల వేడుకలు

**నందిగామ, జూలై22ప్రభాతవార్త:** నందిగామ మండలంలోని అంతి రెడ్డిగూడ గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న పృథ్వీ కాలనీలో మంగళవారం జరిగిన బోనాల వేడుకల సంబరాలు అంబరాన్నంటాయి. ఆట పాటలతో అత్యంత భక్తిశ్రద్ధలతో బోనాల ఊరేగింపు వైభవంగా కొనసాగింది. ఈ వేడుకలో యువకులు, గ్రామ పెద్దలు పార్టీలకతీతంగా పాల్గొని అమ్మోరు తల్లికి మొక్కులు చెల్లించారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం మండల నాయకులు తుమ్మల నర్సింలు యాదవ్ మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో, అష్ట ఐశ్వర్యాలతో ఉండేలా దీవించమని వేడుకున్నారు. ఫోటో రైట్ అప్ 05: పృథ్వి కాలనీలో జరిగిన బోనాల్లో పాల్గొన్న న

## ప్రజల కళ్ళల్లో ఆనందం చూస్తున్న ప్రజా ప్రభుత్వం



నందిగామ లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తదితరులు

**నందిగామ, జూలై22** ప్రభాతవార్త: మహిళల ఆత్మగౌరవమే సమాజ పురోగతికి మూలమని షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ స్పష్టం చేశారు మంగళవారం నందిగామ మండల ముఖ ద్వారంలో రాష్ట్ర ఐటీ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబును స్వాగతించడానికి వచ్చిన ఆయన కాసేపు మాట్లాడారు. మహిళలందరూ కోటీశ్వరులు కావడం కోసం ముఖ్యమంత్రిరేవంత్ రెడ్డి అహర్నిశలు శ్రమిస్తున్నారని అన్నారు. ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వంలో మహిళలు అన్ని రంగాలలో రాణించడానికి ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. సంక్షేమ పథకాల ప్రజా పాలన ప్రభుత్వం పేద ప్రజల కళ్ళల్లో ఆనందం చూస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి, మాజీ జెడ్పిటిసిలు మామిడి శ్యాంసుందర్ రెడ్డి, తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి, మాజీ ఎంపీపీ ఎం ప్రియాంక శివశంకర్ గౌడ్, కాంగ్రెస్ నేతలు జిల్లెల్ల రామ్ రెడ్డి, జి .హరినాథ్ రెడ్డి, జె సుదర్శన్ గౌడ్, చెంది తిరుపతిరెడ్డి, పసుల బుచ్చయ్య, కొమ్ము కృష్ణ, దేపల్లె కుమార్ గౌడ్, చంద్రపాల్ రెడ్డి, తీగాపూర్ ఆంజనేయులు, బుగ్గ నరసింహులు, పసుల పాండు, గబ్రు చౌహాన్, ఆవుల మంద శివశంకర్, రాజశేఖర్, సిద్దాపూర్ శేఖర్ రెడ్డి, తుమ్మల నరసింహులు యాదవ్, పాత్లావాత్ శ్రీను నాయక్, డి.ఎస్.పి, కావలి కృష్ణ, నీరటి రవీందర్, కాట్న సురేందర్, అన్వర్ పాషా, చిందం నరసింహులు, సాలయ్య, సుక్య నాయక్, శ్రీకాంత్ గౌడ్ , జ్ఞానేశ్వర్, బిజంగయ్య గౌడ్, కృష్ణారెడ్డి, గడ్డం జంగయ్య, మామిడిపల్లి శ్రీనులు ఉన్నారు.

## హరివిల్లు ఫౌండేషన్ సేవలు అభినందనీయం..



**..దుద్యాల్, జూలై22, ప్రభాతవార్త:** మండల పరిధిలోని అల్లిఖాన్ పల్లి ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు ఎంఈవో విజయరామారావు ఆధ్వర్యంలో ప్లేట్స్ పంపిణీ చేశారు. హరివిల్లు ఫౌండేషన్ ఫౌండర్ మురారి సహకారంతో తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర కార్యదర్శి రవీందర్ గౌడ్ సమక్షంలో పాఠశాలలో చదివేటువంటి 105 మంది విద్యార్థిని, విద్యార్థులకు మధ్యాహ్న భోజనం తినడానికి కావలసిన ప్లేట్ల ు పంపిణీ చేశారు. ఎంఈవో మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలలకు దాతల సహకారం చాలా అవసరం అన్నారు. హరివిల్లు ఫౌండేషన్ వారు పేద పిల్లలకు సహాయం చేయడం అభినందనీయమన్నారు. పాఠశాల సిబ్బంది రామకృష్ణ గౌడ్, ఆస్మా బేగం, గౌతమి, విద్యార్థులు పాల్గొన్నారు.

# స్థానిక సమరానికి సమయాత్తమవుతున్న రాజకీయ పార్టీలు

### రొటేషన్ పద్ధతిలో రిజర్వేషన్ చేస్తే ఎంపిపి జడ్పిటీసి స్థానాలు సాధారణం

**నవాబుపేట జూలై 22, ప్రభాతవార్త :** ప్రభుత్వం స్థానిక ఎన్నికల నిర్వహణకు కసరత్తు ప్రారంభించిన నేపథ్యంలో మండలంలో ఆశావాహులు ప్రజలను మశ్చిక చేసుకునే పనిలో నిమగ్నమైయ్యారు. రాజకీయ పార్టీలు కూడా సమరానికి సమయాత్తమవుతున్నాయి. క్రియశీల సభ్యులతో మంతనాలు ప్రారంభించారు. రొటేషన్ పద్ధతి అవలంభించి రిజర్వేన్ ఖరారు చేస్తే ఏ ఎంపిటిసి ప్రాదేశిక నియోజక వర్గం ఏ రిజర్వేషన్‌గా ఉంటుందని, ఎంపిపి, జడ్పిటీసి స్థనాలు ఆవరికి రిజర్వేషన్లు కానున్నాయని లెక్కలు చేస్తూ గెలుపు గుర్రాల కోసం అన్వేషణ మొదలు పెట్టారు. అధికారికంగా రిజర్వేషన్ల ప్రకటన కోసం వేచిసూస్తున్నారు. మండల వ్యవస్థ ఏర్పడిపపుడు ప్రత్యక్ష ఎన్నికలో భాగంగా మండలాన్ని బిసి సామాజిక వర్గానికి రిజర్వు చేశారు. ఈ నేపథ్యంలో టిడిపి, కాంగ్రెస్ ప్రధాన పార్టీలు బలంగా పోటిపడ్డాయి. టిడిపి అభ్యర్థిగా పోటి చేసిన జి నాగేందర్‌గౌడ్ కాంగ్రెస్ అభ్యర్థి మేడిపల్లి రాములుపై విజయం సాధించారు. ఆయన సంపూర్ణంగా పదవికాలాన్ని పూర్తి చేశారు. అనంతరం పరోక్ష పద్ధతిలో స్థానిక ఎన్నికలు నిర్వహించారు. మండనాన్ని మరోసారి బిసి బహిళలకు రిజర్వు చేశారు. దీంతో 11 ఎంపిటిసి స్థానాలు ఏర్పాటు చేయడంతో ఎంపిపిగా పదవి నిర్వహించి పలుకుబడి సంపాధించిన నాగేందర్‌గౌడ్ ఆయన సతీమణి జి సువర్ణదేవిని ఎక్‌మామిడి ఎంపిటిసి స్థానం నుండి పోటి చేయించి మరోసారి పరోక్ష ఎన్నిలో కూడా ఎపిపి స్థానాన్ని కైవశం చేసుకున్నారు. అప్పటి నుండి జడ్పిటిసి వ్యవస్థకుడా ప్రారంభం కావడంతో మండలాన్ని ఎస్సీ రిజర్వు స్థానంగా గుర్తించారు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ నుండి జడ్పిటిసిగా ప్రస్తుత చేవెళ్ళ ఎమ్మెల్యేగా ఉన్న కాలె యాదయ్య ఎన్నికైయ్యారు. అనంతరం ఎంపిపి స్థానం ఎస్సీ సామాజిక వర్గానికి రిజర్వు చేయడంతో జడ్పిటిసిగా ఉన్న కాలె యాదయ్య కాంగ్రెస్ పార్టీ నుండి ఎంపిపిగా ఎన్నికైయ్యారు. అప్పటి నుండి నేటి వరకు ఆయన రాజకీయ ప్రస్థానం ఎమ్మెల్యేగా మూడవ సారి కొనసాగుతున్నది. యాదయ్య జడ్పిటిసి సదవి కాలం పూర్తయ్యాకా జడ్పిటిసి స్థానం బిసి మహిళగా రుజర్వు చేశారు కాంగ్రెస్ పార్టీ నుండి మమ్మాదాన్‌పల్లికి చెందిన నాగమణి ఎన్నికైయారు. ఎంపిపి స్థానం మరోసారి బిసి సాధరణ స్థానంగా రిజర్వుచేశారు. ఈనేపథ్యంలోచిట్టిగిద్ద గ్రామానికి చెందిన ఎం నర్సింహులు ఎంపిపిగా ఎన్నికయ్యారు. జడ్పిటిసిగా పులుమామిడి గ్రామానికి చెందిన



మండల ప్రజా పరిషత్ అభివృద్ధి కార్యాలయం

సామనోళ్ళ మానిక్‌రెడ్డి జనరల్ స్థానంలో గెలుపొంది పదవిని నిర్వహించారు. అనంతరం మండల ఎంపిపి, స్థానాలను ఎస్సీ మహిళలకు రిజర్వు చేశారు. ప్రస్తుత చేవెళ్ళ ఎమ్మెల్యే కాలె యాదయ్య సతీమణి కాలె జయమ్మ జడ్పిటిసిగా కోడలు కాలె భవాని ఎంపిపిలుగా పదవులు నిర్వర్థించారు. మండలం ఏర్పాటు నుండి ఎంపిపి స్థానం బిసి సాధారణ, బిసి మహిళ స్థానాలకు రిజర్వు చేశారు. అదేవిధంగా ఎస్సీ సామాజిక వర్గానికి ఎస్సీ సాధారణ, మహిళ స్థానాలకు రిజర్వు చేశారు. ఈ పథ్యంలో రొటేషన్ పద్ధతితో రిజర్వు చేయాల్సివస్తే ఎంపిపి సాధారణ స్థానంగా జడ్పిటిసి మహిళ సాధారణ స్థానంగా రిజర్వు చేయాల్సి ఉంది. ఈ తరుణంలో ఈ సారి స్థానిక సమరం రసవత్తరంగా పోటా పోటిగా జరగనున్నాయని పరిశీలకులు భావిస్తున్నారు. అధికార పార్టీ కాంగ్రెస్ పార్ట కావడంతో టికెట్లకు గట్టి పోటి ఉండే అవకాశం ఉందని సీనియర్ నాయకులు ఆసక్తి చూపుతున్న వారిలో ఎక్‌మామిడి నుండి చిట్టెపు మల్‌రెడ్డి మొదటి వరపలో ఉన్నట్లు సమాచారం. ఎల్లకొండ నుండి మాజీ సర్పంచ్ వెంకట్‌రెడ్డి, తిమ్మారెడ్డిపల్లి నుండి కందాద నాగిరెడ్డి, సామ వెంకట్‌రెడ్డి, మూభారక్‌పూర్ నుండిచిట్టెపుఆనంద్‌రెడ్డి తదితరులు కూడా టికెట్ ఆశించేవారిలో ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. టికెట్ ఎవరిని వరించనుందో వేచిచూడాలి. ప్రతి పక్ష పార్ట బిఆర్‌ఎస్ నుండి పార్టీ అధ్యక్షుడు మూభారక్‌పూర్ మాజీ ఎంపిటిసి దయాకర్‌రెడ్డి తదితరులు టికెట్ ఆశించేవారు ఉన్నారు. బిజెపి సహితం ఈ సారి స్థానిక సమరంలో విజయ ఢంకా మ్రోగించాలని తహతహలాడుతోంది. ఓటు శాతం కూడా ఘననీయంగా పెరగడంతో ఈ పార్టీ నుండి నారేగూడ మాజీ సర్పంచ్ మానిక్‌రెడ్డి, మూలమాడకు చెందిన నరేందర్‌రెడ్డి తదితరులు టికెట్ ఆశించే వారిలో ఉన్నట్లు సమాచారం. అదేవిధంగా ఆయా పార్టీల నుండి కూడా అభ్యర్థులు పోటిలో ఉండే అవకాశం ఉందని పరిశీలకులు భావిస్తున్నారు. ఇదిలా ఉండగా గడిచి సర్పంచ్ ఎన్నికల్లో రిజర్వేషన్లు ఈ విధంగా ఉన్నాయి. దాతపూర్, వట్టిమీనపల్లి, నారేగూడ, మీనపల్లికలాన్, ఎల్లకొండ, కేశపల్లి, ఎక్‌మామిడి, మూలమాడ, పూలపల్లి, సాధారణం, మహిళ సాధారణ స్థానాలుగా పులుమామిడి, మైతాబ్‌ఖాన్‌గూడ, ఎత్రాజ్‌పల్లి, తిమ్మారెడ్డిపల్లి, మూభారక్‌పూర్, నాగిరెడ్డిపల్లి, చిట్టిగిద్ద, గుబ్బడిఫత్తేపూర్, గ్రామపంచాయతీలు ఉన్నాయి. బిసి సాధారణ స్థానాలుగా మాదారం, గుల్లగూడ, ఆర్కతల, లింగంపల్లి, బిసి మహిళ స్థానాలుగా నవాబుపేట, గంగ్యాడ, మమ్మాదాన్‌పల్లి, కుమ్మరిగూడ, ఎస్సీ సాధారణ స్థానాలుగా గేటువనంపల్లి, మావపూర్, అక్నాపూర్, చించల్‌పేట, ఎస్సీ మహిళ స్థానాలుగా కద్పర్ల, మాదిరెడ్డిపల్లి, అత్తాపూర్ స్థానాలు ఉన్నాయి. మొత్తం 32 గ్రామ పలంచాయతీలు ఉన్నాయి. 12 ఎంపిటిసి స్థానాలు ఉన్నాయి. వీటిలో గడిచిన ఎన్నికల్లో రిజర్వేషన్లు ఈ విధంగా ఉన్నాయి. మూభారక్‌పూర్, చిట్టిగిద్ద, సాధారణం, ఎల్లకొండ, పులుమామిడి, నవాబుపేట, మహిళ సాధారణ స్థానాలు, అక్నాపూర్, మాదిరెడ్డిపల్లి, మమ్మాదాన్‌పల్లి, బిసి సాధారణం, ఎక్‌మామిడి, ఎస్సీ సాధారణం ఆర్కతల, ఎస్సీ మహిళ చించల్‌పేట, కొజ్జవనంపల్లి స్థానాలుగా ఉన్నాయి. గత ప్రభుత్వం స్థానిక ఎన్నికల రిజర్వేషన్లను 10 సంవత్సరాలు కొనసాగించే విధంగా ప్రకటించింది. ప్రస్తుత ప్రభుత్వం రిజర్వేషన్లను మార్చనున్నట్లు గతంలో ప్రకటించింది. అదేవిధంగా ముగ్గురు పిల్లలు ఉన్న వారికి కూడా ఈ సారి అవకాశం ఇవ్వనున్నట్లు కూడా సూచన ప్రాయంగా ప్రకటన చేశారు. ఈ విషయంపై నేటికి స్పష్టత ప్రభుత్వం నుండి రాలేదు దీంతో ఆశావాహులు సందేహంతో ఉన్నారు. ప్రభుత్వ ప్రకటన కోసం వేచిచూస్తున్నారు.

## మన్నెగూడ నాలుగులైన్ల రహదారి చేపట్టండి

**వికారాబాద్‌జిల్లాప్రతినిధి, జూలై22, ప్రభాతవార్త :** తెలంగాణ పోలీసు అకాడమి నుంచి వికారాబాద్ జిల్లా మన్నెగూడ వరకు జాతీయ రహదారి విస్తరణ పనులు ప్రారంభించాలని డిమాండ్లు వ్యక్తమవుతున్నాయి. సుమారు ఎనిమిదేళ్లుగా ఎన్‌హెచ్ 163 పనులను ప్రారంభించకుండా ప్రయాణీకులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పనుల ప్రారంభానికి నెలకొన్న అడ్డంకులను తొలగించాలని స్పష్టం చేస్తున్నారు. ఈ మేరకు సోమవారం రాత్రి హైదర్‌షా కోట్‌లో ఏర్పాటు చేసిన హైవే సాధన సమితి కమిటీ సమావేశంలో తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి సోదరుడైన ఆర్బీవీఎల్ అధినేత బుయ్యని శ్రీనివాస్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై పలు డిమాండ్లు చేశారు. దేశంలోని చాలా ప్రాంతాలలో జాతీయ రహదారుల పనులకు లేని అడ్డకులు ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలోనే రావడం విడ్డూరంగా ఉందన్నారు. తాండూరు, వికారాబాద్, పరిగి, కొడంగల్, చేవెళ్ల, సేడెం, యాద్గిర్, గుర్మిట్‌కాల్ తదితర ప్రాంతాలకు మెరుగైన రవాణా సేవలు కల్పించాలంటే నాలుగు లైన్ల జాతీయ రహదారి నిర్మాణం చేపట్టాలని శ్రీనివాస్‌రెడ్డి డిమాండ్ చేశారు. మూడు దశాబ్దాల క్రితం వేసిన ఆర్‌అండ్‌బి రోడ్డు ఇరుకుగా మారిందని, తరచూ ప్రమాదాలు జరిగి ప్రాణనష్టం సంభవిస్తోందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఐదారు నెలల క్రితం ఆలూరు గేట్ వద్ద కూరగాయలు విక్రయిస్తున్న వారి మీదుగా లారీ దూసుకువెళ్లి పెద్ద ఎత్తున ప్రాణాలు కోల్పోయారని గుర్తు చేశారు. కేవలం 50 కిలోమీటర్ల రోడ్డు పనులను విస్తరించేందుకు ఆటంకాలు సృష్టించడం ఆలోచించదగిన అంశమని అన్నారు. దీన్ని సాకుగా చూపుతు నాలుగేండ్లుగా పనులు ముందుకు సాగడం లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో వ్యవహరించి చాలా ఏళ్లుగా నెలకొన్న సమస్య పరిష్కరించాలని ఆయన కోరారు. హైవే సాధన సమితి ఆధ్వర్యంలో రాబోయే రోజుల్లో మరిన్ని అవగాహనా కార్యక్రమాలు చేపట్టి ప్రజల్లోకి వెళతామని శ్రీనివాస్‌రెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సాధన సమితి కన్వీనర్ కే.గోపాల్‌రెడ్డి, ప్రతినిధులు మనోహర్‌రెడ్డి, చంద్రప్రకాష్‌రెడ్డి, డాక్టర్‌జగన్‌మోహన్, వెంకట్‌రఘురాం, భీంరెడ్డి, వంశీ, నర్సింహులు, జనార్ధన్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, జయకృష్ణ, వెంకటేశ్వరరెడ్డి, శ్రీశైలం, సుదర్శన్ పాల్గొన్నారు.

## కారును ఢీకొన్న ట్రాలీ వాహనం

### స్వల్ప గాయాలతో బయటపడ్డ ప్రయాణికులు

**నందిగామ జూలై 22 ప్రభాతవార్త:** నందిగామ మండల కేంద్రం బైపాస్ 44వ బైపాస్ జాతీయ రహదారిపై మంగళవారం సాయంత్రం ముందు వెళ్తున్న కారును మితిమీరిన స్పీడుతో వెనుక నుండి వస్తున్న ట్రాలీ ఆటో ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో కారులో ఉన్న ప్రయాణికులు స్వల్ప గాయాలతో ప్రాణాపాయం నుండి బయటపడ్డారు. హైదరాబాద్ నుండి కారులో గద్వాల్ వెళుతుండగా ఈ ప్రమాదం చోటుచేసుకుంది. మితిమీరిన స్పీడుతో ట్రాలీ ఢీకొట్టడంతో కారు అదుపుతప్పి డివైడర్ పైకి ఎక్కింది. ఈ సంఘటనపై నందిగామ పోలీసులు దర్యాప్తు జరుపుతున్నారు.

## అంతిరెడ్డిగూడలో ఘనంగా బోనాల వేడుకలు



**నందిగామజులై 22 ప్రభాతవార్త.** నందిగామ మండలంలోని అంతి రెడ్డిగూడ గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న పృథ్వీ కాలనీలోమంగళవారం జరిగినబోనాలవేడుకల సంబరాలు అంబరాన్నంటాయి. ఆటపాటలతో అత్యంతభక్తిశ్రద్ధలతో బోనాల ఊరేగింపు వైభవంగా కొనసాగింది. ఈ వేడుకలో యువకులు, గ్రామపెద్దలు పార్టీలక తీతంగాపాల్గొని అమ్మోరు తల్లికి మొక్కులు చెల్లించారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం మండల నాయకులు తుమ్మల నర్సింలు యాదవ్ మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో, అష్ట ఐశ్వర్యాలతో ఉండేలా దీవించమని వేడుకున్నారు.

## ఐటీమంత్రికి ఘన స్వాగతం

### పూల బోకే అందజేసి స్వాగతించిన ఎమ్మెల్యే



నందిగామలో మంత్రిని స్వాగతిస్తున్న ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి

**నందిగామ జూలై22 ప్రభాతవార్త :** ఇందిరా మహిళా శక్తి విజయోత్సవ సంబరాలకు షాద్నగర్ విచ్చేసిన రాష్ట్ర ఐటీ శాఖ మంత్రిదుద్దిల్ల శ్రీధర్‌బాబుకు మంగళవారం నందిగామ ముద్వారంలో షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే చెవులపల్లి ప్రతాప్ రెడ్డి లు ఘన స్వాగతం పలికారు తమ అభిమాననేత నందిగామకు చేరుకోగానే ఎమ్మెల్యే పూలబోకే అందజేసి శాలువాతో సన్మానించి స్వాగతించారు ఎమ్మెల్యే వెంట, మాజీ ఎంపీపీ ఎం ప్రియాంక శివశంకర్ గౌడ్, మాజీ జెడ్పిటీసిలు తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి, మామిడి శ్యాంసుందర్ రెడ్డి, సింగిల్ విండోమాజీ చైర్మన్ జిల్లెల్ల రామ్ రెడ్డి, మాజీ ఎంపీటీసీలు కొమ్ము కృష్ణ, చంద్రపాల్ రెడ్డి, దేపల్లె కుమార్ గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జంగ నరసింహులు, కాంగ్రెస్ నాయకులు పసుల బుచ్చయ్య, పాత్లావత్ శ్రీనునాయక్, నవపేట్‌రవీందర్‌గౌడ్, బిజంగయ్యాగౌడ్, కృష్ణారెడ్డి, ముడావత్‌గబ్రుచౌహాన్, రూప్ సింగ్, జ్ఞానేశ్వర్, జింకల జంగయ్య, తుమ్మల నర్సింలు, ముడావత్ రవీందర్ నాయక్, ఆవుల మంద శివశంకర్, గడ్డంజంగయ్య, అంజుయాదవ్, తడకలజంగయ్య ఉన్నారు.

## దాడులు, దౌర్జన్యాలు మన సంస్కృతి కాదు

### మార్కెట్ కమిటీ డైరెక్టర్ కరుణాకర్



**షాద్‌నగర్, జూలై22 ప్రభాతవార్త,:** దాడులు, దౌర్జన్యాలు మన సంస్కృతికాదని, స్నేహపూరిత వాతావరణంలో గ్రామీణ పల్లెలు ఉండాలని షాద్‌నగర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కరుణాకర్ అన్నారు. కాంగ్రెస్ నాయకుడు చిల్కమర్రి రవీందర్ రెడ్డిపై దాడులు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ నాయకుడు, మాజీ ఎంపీటీసీ సంఘం రాష్ట్ర నాయకుడు బాదేపల్లి సిద్ధార్థ డిమాండ్ చేశారు. ఇటీవల హత్యాయత్నానికి గురైన చిల్కమర్రి రవీందర్ రెడ్డిని ఆయన స్వగృహంలో కలుసుకొని ఆయనను పరామర్శించారు. పెద్ద ఆపద తప్పిందని, స్థానికులు స్పందించకపోతే ప్రాణం పోయేదని పేర్కొన్నారు. సమాజంలో ఇలాంటి దాడులు సరికాదని, నిందితుల వెనక ఎవరు కుట్ర చేశారో పోలీసులు చేదించి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. చిల్కమర్రి రవీందర్ రెడ్డికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని పేర్కొన్నారు.

## దివ్యాంగులకు శ్రీవేంకటేశ్వరుని దర్శనం భాగ్యం

### ఆరవైశ్య కార్పొరేషన్ చైర్మేన్ కల్వ సుజాత చుక్కల ఫౌండేషన్ చైర్మేన్ వేణు



విలేకరులతో మాట్లాడుతున్న ఫౌండేషన్ చైర్మేన్ వేణు

**కొడంగల్, జూలై22, ప్రభాతవార్త**

చుక్కల ఫౌండేషన్ అద్వర్యంలో దివ్యాంగులకు ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం తిరుమల తిరుపతి కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీవేంకటేశ్వర స్వామి దర్శనం కల్పించనున్నట్లు చుక్కల ఫౌండేషన్ చైర్మేన్ వేణు చుక్కల తెలిపారు. కొడంగల్ శ్రీమహాలక్ష్మీ వేంకటేశ్వర స్వామి పవిత్రోత్సవాల్లో భాగంగా మంగళవారం ఆర్యవైశ్య కార్పోరేషన్ చైర్మేన్ కల్వ సుజాత, ఆలయ ధర్మకర్తలు నందారంప్రశాంత్‌లతోకలిసిస్వామివారినిదర్శించుకొనిప్రత్యేక పూజలు చేశారు. అనంతరం వారు విలేకరులతో మాట్లాడుతూ గత 10 సంవత్సరాలుగా చుక్కల ఫౌండేషన్ అద్వర్యంలో తెలంగాణా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుంచి ఇప్పటి వరకు మూడువేల మంది దివ్యాంగులకు కలియుగ శ్రీవేంకటేశ్వరుని దర్శన భాగ్యం కల్పించినట్లుచెప్పారు. తెలంగాణా, ఏపీరాష్ట్రాలతోపాటుమహారాష్ట్రనుంచి దివ్యాంగులను రానున్న సెప్టెంబర్ 9న తిరుపతికి తీసుకెళ్ళనున్నట్లు తెలిపారు. ఈ సంవత్సరం తెలంగాణాలో సీఎం రేవంత్ ప్రాతినిత్యం వహిస్తున్న కొడంగల్ నియోజకవర్గంలోని కొడంగల్, బొంరాస్‌పేట్, దౌల్తాబాద్ మండలాల నుంచి ఇప్పటికే 66మందిదివ్యాంగులుతిరుపతికివచ్చేందుకు రిజిస్ట్రేషన్ చేసుకున్నట్లు చెప్పారు. అలాగే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సీఎం చంద్రబాబు ప్రాతినిత్యం వహిస్తున్న కుప్పం నుంచి దివ్యాంగులను తిరుపతి శ్రీవేంకటేశ్వరస్వామిదర్శనార్థం తీసుకువెళ్ళనున్నట్లు తెలిపారు. అందులో భాగంగా దివ్యాంగుల తిరుపతి యాత్రకు తెలంగాణా సీఎం రేవంత్‌రెడ్డి, దేవాదాయ శాఖమంత్రి కొండాసురేఖజెండా ఊపిన అనంతరం యాత్రను కొనసాగించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో చుక్కుల ఫౌండేషన్ అద్వయిజర్‌సంతోష్, విశ్రాంత ప్రధానోపాధ్యాయులుహన్మయ్య, మధు పాల్గొన్నారు.

## అక్రమంగా భూమి కాజేయాలన్న వారిపై చర్యసుకోవాలి

**నవాబుపేట జూలై 22, ప్రభాతవార్త:** తాము కోనుగోలు చేసిన భూమిని అక్రమంగా ఆక్రమించాలని చూసిన వారిపై చర్య తీసుకోవాలని బాధితులు మంగళవారం పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. మండల కేంద్రం పరిధిలోని చిట్టిగిద్ద రెవెన్యూ పరిధిలోని సర్వే నెంబర్ 65,ఇ,1 లో 2022లో ఎకరం భూమిని సదరు రైతు కట్ట లిఖిత నుండి చట్టబద్దంగా కోనుగోలు చేశామని చిట్టిగిద్ద గ్రామానికి చెందిన కొండనోళ్ళ బాలమణి పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో 19 గుంటలు కొండనోళ్ళ బాలమణి భర్త బందయ్యగౌడ్ పేరున, 21 గుంటలు పద్మశ్రీ భర్త శ్రీనివాస్ పేరున రిజిస్టరు చేసుకున్నట్లు తెలిపారు. అప్పటి నుండి భూమిని అనుభవిస్తున్నామని వివరించారు.

మంగళవారం దాతపూర్ గ్రామానికి చెందిన మహేందర్‌రెడ్డి అక్రమంగా ఆక్రమించేందుకు ఎవరులేని సమయంలో భూమిలో రాళ్ళు పాతిస్తున్నారని ఇతర రైతుల ద్వారా సమాచారం తెలుసుకుని వెంటనే వెళ్ళి రాళ్ళు పాతడాన్ని అడ్డుకోవడానికి యత్నించామని ఈ నేపథ్యంలో మాపై దాడికి పాల్పడ్డారని బాలమణి, బందయ్యగౌడ్‌లు తెలిపారు. మహేందర్‌రెడ్డికి ఏలాంటి సంబందం లేదని అక్రమంగా భూమిని ఆక్రమించాలని చూస్తున్నట్లు వారు వివరించారు. ఇదివరకే భూమిని ఆక్రమంచాలని యత్నించారని పోలీసులను ఆశ్రయించామని పోలీసులు సమస్య తీరేవరకు భూమిలోకి ఎవ్వరు వెళ్ళకూడదని సూచించారని వారి సూచన మేరకు మేము వెళ్ళలేదని మహేందర్‌రెడ్డి పోలీసుల ఆదేశాలను భేఖాతరు చేస్తూ భూమిని ఆక్రమించాలనే యత్నం చేశారని వారు పేర్కొన్నారు.

## వృద్ధురాలికి మాయమాటలు చెప్పిన బంగారం అపహరణ



**మర్పల్లి జూలై 22 ప్రభాతవార్త :** మర్పల్లి మండల కేంద్రంలో ప్రతిమంగళవారం జరిగెనంతరోజులలోదొంగలబెడద విపరీతంగా పెరిగింది. గత కొన్ని సంవత్సరాలుగా దొంగతనాలు పెరగడం తప్పా తగ్గడం లేదని పలువురుఅంటున్నారు. మంగళవారం కొత్లాపూర్ గ్రామానికి చెందిన కమలమ్మ అనే వృద్ధురాలు మర్పల్లి సంతకు వచ్చింది ఆమే మరో వృద్ధురాలితో కలిసి కల్లు తాగింది. ఇదే అదనుగా భావిచినా సంతలో ఉన్న కొందరు దొంగలు వృద్ధురాలికి మాయా మాటలు చెప్పి అవ్వా నువ్వు తిన్నవా లేదా అంటూ అప్యాయతగా పలుకరిస్తూ అక్కడే ఉన్నా ఫాస్టు ఫుడ్ సెంటర్‌లో జీరారైస్ తెప్పించి ఇచ్చి మాటా మాట కలిపి సంతలో దొంగలున్నారనీ, బంగారం గుండ్లు ఎందకు వేసుకొచ్చావని పర్సులో దాచుకొని ఇంటి వద్ద వేసుకొమ్మని సూచిస్తూ ప్లాస్టిక్ కవర్‌లో తమ బంగారు గుండ్లు వేయమని సూచించిగా ఆవృద్దురాలు ఆవ్యక్తి మాయమాటలు నమ్మి మెడలో ఉన్న తులం రెండు గ్రాముల బంగారం గుండ్లు కవర్‌లో వేసింది. తిరిగి పొట్లంలో కట్టి ఆమేకు ఇవ్వగా తీరా చూడగా శనగలా పొట్లం దర్శనం ఇచ్చింది అసలు తెలిపుకున్న వృద్ధ రాలు లభోధిభోమంటూ పోలీసులకు ఫర్యాదు చేసింది. ఇదే రోజు మరో ఇద్దరు వ్యక్తులకు సంబందించినా సెల్‌ఫోన్‌లు చోరి జరిగినట్లు తెలిపింది. మర్పల్లిసంతలో ప్రతి మంగళవారం పోలీస్ స్టేషన్‌కు ఆనుకొని ఉన్న సంతలో ఇలా దొంగతనాలు జరుగడం పై పలువురు భయాందోళనలకు గురువుతూనే ఉన్నారు.

# అభివృద్ధి పనులకు శంకుస్థాపన

### ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



**షాద్‌నగర్, జూలై22 ప్రభాతవార్త, :** షాద్‌నగర్ మున్సిపాలిటీ పరిధిలోని 1వ వార్డులో మెరుగైన సౌకర్యాలు కల్పించి అభివృద్ధి చేస్తానని స్థానిక ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వరంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు. మంగళవారం 1వ వార్డులో రూ.1.62 కోట్ల నిధులతో సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. రహీముద్దిన్ ఇంటి నుండి ధర్మయ్య ఇంటి వరకు సీసీ రోడ్డు పనులకు, అబ్దుల్ హకీం ఇంటి నుండి అమృత ఇంటి వరకు సీసీ రోడ్డు, అంజద్ ఖాన్ ఇంటి నుండి స్నేహ ఇంటి వరకు, మహ్మద్ కలీం ఇంటి నుండి వెంకట్ గుండు ఇంటి వరకు సీసీ రోడ్డు పనులు చేపడుతున్నట్లు తెలిపారు. అదేవిధంగా అంతర్గత డ్రైనేజీ నిర్మాణం కోసం రఘు ఇంటి నుండి పుల్లయ్య ఇంటి వరకు, అలాగే బషీర్ ఇంటి నుండి నాగులపల్లి రోడ్డు, చంటి ఇంటి నుండి సోహెల్ ఇంటి వరకు, రహీద్ ఇంటి నుండి మునావర్ ఇంటి వరకు అంతర్గత డ్రైనేజీ నిర్మాణ పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత పదేళ్లలో వ వార్డులో ఎలాంటి అభివృద్ధి పనులు గల పాలకులు చేపట్టలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక స్థానిక నాయకులు, ప్రజల ఆకాంక్ష మేరకు సిసి రోడ్లు, డ్రైనేజీ పనులు చేపడుతున్నట్లు తెలిపారు. పట్టణ అభివృద్ధికి కాంగ్రెస్ కట్టుబడి ఉందని అన్నారు. ఈ సందర్భంగా స్థానికులు ఎమ్మెల్యేను సత్కరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర, పట్టణ అధ్యక్షుడు చెన్నయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కరుణాకర్, మల్లేష్, నాయకులు చెంది తిరుపతిరెడ్డి, రఘు నాయక్, మహ్మద్ ఇబ్రహీం, జమ్రుద్ ఖాన్, బాలరాజ్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, పార్లమెంటి నాయకుడు పురుషోత్తం రెడ్డి, లింగారెడ్డిగూడ అశోక్, మసూద్ ఖాన్, మన్సూర్ అలీఖాన్, దంగు శ్రీనివాస్ యాదవ్, గ్రంథాలయ అభివృద్ధి చైర్మన్ మదన్‌మోహన్ రెడ్డి, డైరెక్టర్లు సుదర్శన్ గౌడ్, క్యాసెట్ శ్రీను తదితరులు పాల్గొన్నారు